



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11　సంచిక : 191　పేజీలు :12　సంపాదకులు : గంట్యాడ అప్పారావు　ప్రచురణ : ఒంగోలు　మంగళవారం 18 మార్చి 2025　వెల : 5/-రూ॥
VOLUME :11　ISSUE : 191　PAGES :12　EDITOR : GANTYADA APPARAO　PUBLISHED :ONGOLE　TUE 18 MARCH 2025　PRICE : 5/- RS
Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## తప్పు మీది కాదు... ఈవీఎంలది

- కూటమి ప్రభుత్వంపై రోజా విమర్శలు
- రాష్ట్రంలో మెడికల్ కాలేజీలకు మంగళం పాడేశారని వెల్లడి
- స్కూళ్లను కూడా ఎత్తివేస్తున్నారంటూ విమర్శలు
- బాగుందయ్యా బాగుంది అంటూ వ్యంగ్యం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో వైద్య కళాశా లలకు మంగళం పాడేశారని, రైతు భరోసా కేంద్రాలను కూడా ఎత్తివేస్తున్నారని, ఇప్పుడు పాఠశాలల వంతు వచ్చిందని పేర్కొన్నారు. అయినా, విద్య ప్రభుత్వ బాధ్యత కాదు అని మీరు ముందే చెప్పారు లెండి... తప్పు మీది కాదు, తప్పంతా ఈవీఎంలదే అని ఎద్దేవా చేశారు. "ఐదు

వివరాలు 2లో..

## వైవీ సుబ్బారెడ్డి తల్లి మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

- అనారోగ్యంతో బాధపడుతున్న వైవీ సుబ్బారెడ్డి తల్లి
- సోమవారం వేకువజామున కన్నుమూత
- మేదరమెట్లలో అంత్యక్రియలు
- హాజరుకానున్న జగన్!



పెన్ పవర్ డెస్క్:వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తల్లి య ర్రం పిచ్చమ్మ (85) ఈ వేకువజామున కన్నుమూసిన సంగతి తెలిసిందే. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం కలగడం పట్ల వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైవీ సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. పిచ్చమ్మ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. కాగా, వైవీ సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియలు రేపు బాపట్ల జిల్లా మేదరమెట్లలో ఉదయం 10.30 గంటలకు జరగనున్నాయి. పిచ్చమ్మ అంత్యక్రియలకు జగన్ కూడా హాజరవుతారని తెలుస్తోంది.

## వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు

- సభా సమావేశాల నుంచి నేడు వైసీపీ సభ్యుల వాకౌట్
- బయట ఉన్న వైసీపీ సభ్యులను మార్షల్స్ సాయంతో లోపలికి తీసుకురావాలన్న లోకేశ్
- చైర్మన్ కు ఆ అధికారం ఉందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:వైసీపీ హయాంలో టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు ప్రయత్నించారని మంత్రి నారా లోకేశ్ ఆరోపించారు. ఇప్పుడు ఆ అంశంపై సభలో చర్చలో పాల్గొనకుండా, వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారని ధ్వజమెత్తారు. శాసనమండలిలో 2019-24 మధ్య అవినీతి, అక్రమాలపై చర్చను నిరసిస్తూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందించారు.

వివరాలు 2లో..

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

- ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు
- ఆ సమయంలో మాట్లాడిన డిప్యూటీ సీఎం
- మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందన్న పవన్




పెన్ పవర్ డెస్క్:ఏపీ ఉపాధి హామీ పథకంలో గత వైసీపీ ప్రభు త్వ హయాంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసెంబ్లీలో ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని పవన్ పేర్కొన్నారు.ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలన లో అనేక అవకతవకలు

వివరాలు 2లో..

# త్రిభాషా విధానంలో తప్పేముంది?

- వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం
- ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు
- త్రిభాషా విధానాన్ని సమర్థించిన వైనం
- ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఉపయోగం అని వెల్లడి




పెన్ పవర్ డెస్క్: అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన లఘు చర్చలో 'స్వర్ణాంధ్ర విజన్-2047'లో భాగంగా రూపొందించిన నియోజకవర్గాల-2047 విజన్ డాక్యుమెంట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించి, ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు, వివాదాస్పదంగా మారిన త్రిభాషా విధానం అంశంపై తమ వైఖరి వెల్లడించారు. త్రిభాషా విధానంలో తప్పేమీ లేదని అన్నారు. భాష అనేది కేవలం కమ్యూనికేషన్ కు మాత్రమేనని, భాష అనేది భావవ్యక్తీకరణ సాధనం అని వివరించారు. "ఇంగ్లీష్ మీడియంతో నాలెడ్జ్ వస్తుందని చెబుతున్నారు. కానీ, మాతృభాషలో చదువుకున్న వారే ప్రపంచ వ్యాప్తంగా రాణించారు. భాష ఏదైనా సరే, దాన్ని ద్వేషించడంలో అర్థం లేదు. మన విషయానికొస్తే... మన మాతృభాష తెలుగు, మనకు హిందీ జాతీయ భాష, అంతర్జాతీయ భాష ఇంగ్లీష్. మన వాళ్లు జపాన్, జర్మనీ, ఇతర దేశాలకు వెళుతున్నారు. అవసరమైతే ఆ భాషలను మనం నేర్చుకుంటే ఉద్యోగావకాశాలు ఇంకా పెరుగుతా యి. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత ఎక్కువ ఉపయోగం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు. కాగా, త్రిభాషా విధానాన్ని తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో, ఏపీ సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

- ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం
- మార్చి 24 నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు
- సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం
- బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం

వివరాలు 2లో..



## అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు

- సభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందన్న అక్బరుద్దీన్
- సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని ఆగ్రహం
- సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వలేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి, కానీ గాంధీ భవన్‌లా కాదని మజ్లిస్ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. సభ నడుపుతున్న తీరును నిరసిస్తూ మజ్లిస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు.శాసనసభను నడపడంలో ప్రభుత్వం విఫలమైందని అక్బరుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు. సభలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా? అని ప్రశ్నించారు. ఇది గాంధీ భవన్ కాదు... తెలంగాణ శాసనసభ అని గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు

- కుంభమేళా సందర్భంగా మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న యోగి
- బెంగాల్‌లో రెండు వర్గాల మధ్య పోరును అడ్డుకోలేకపోయారని విమర్శ
- కర్ఫ్యూ విధించినా నేరాలను నివారించలేకపోతున్నారని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:పశ్చిమ బెంగాల్‌లో ముఖ్య మంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో శాంతిభద్ర తలను కాపాడలే కపోయారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శిం చారు. హోలీ సందర్భంగా బెంగాల్‌లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. బీర్భమ్ లో రెండు వర్గాలకు చెందిన ప్రజల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణపై యోగి స్పందించారు .ప్రయాగ్ రాజ్‌లో మహా

వివరాలు 2లో..

## గోమాతల్లో మాగ్నెటిక్ పవర్ ఉంటుంది... అది క్రిములను నిర్మూలిస్తుంది

- భిల్వారాలో తులసి గోశాల నిర్మాణానికి భూమి పూజ
- హాజరైన పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా
- గో సంరక్షణ జరగకపోతే వ్యవసాయం నాశనమవుతుందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా గోసంరక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గోమాతల్లో అయస్కాంత శక్తి (మాగ్నెటిక్ పవర్) ఉంటుందని చెప్పారు. ఆ అయస్కాంత శక్తి సూక్ష్మ క్రిములను నిర్మూలిస్తుందని అన్నారు. భిల్వారాలోని శంభుపురా

వివరాలు 2లో..

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

- అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం
- కేటీఆర్, హరీశ్ రావుతో తీన్మార్ మల్లన్న సమావేశం
- బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న మెమొరాండం



పెన్ పవర్ డెస్క్:అసెంబ్లీ వేదికగా తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృతనేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమా ర్)... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావుతో భేటీ అయ్యారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని బీఆర్ఎస్ నేతలను కోరారు. బీసీ నేతలతో కలిసి కేటీఆర్‌కు మల్లన్న

వివరాలు 2లో..

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లిన పవన్



- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం
- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న చంద్రబాబు కేబినెట్
- కేబినెట్ భేటీ ముగిశాక చంద్రబాబుతో పవన్ ప్రత్యేక సమావేశం

పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ఈ భేటీ ముగిశాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్... సీఎం చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లారు. చంద్రబాబుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. టీచర్ల బదిలీల నియంత్రణ చట్ట సవరణ బిల్లును ఆమోదించింది. రాజధానిలో భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలకు కూడా నేటి మంత్రి వర్గ సమావేశం ఆమోదం తెలిపింది. చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ఆమోదం లభించింది. నంబూరులో వీవీఐటీయూ విద్యాసంస్థకు ప్రైవేట్ వర్సిటీ హోదా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ముదురుతున్న భాషా విధానం

దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది.నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లయింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవ న్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న ప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది.భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయీద్ హాఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిం దీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నామని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు.1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ఉండొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించే వారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరిం త ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి.అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉం చడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్లయింది. మరోవైపు నియోజక వర్గా ల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది.తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం. ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీపెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశు పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. హిందీ ఎందుకు కావాలో తెలుపుతూ సుందర్ పిచాయ్‌కి చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నానో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్ళు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు.పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకే చిరకాల ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే కూడా డీఎంకే వాదనను బలపరుస్తోంది. తమిళులపై ఉచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంటులో మోషన్ కూడా డీఎంకే దాఖలు చేయడంతో తమిళనాడు మొత్తం ఇపుడు ఇదే అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది. బీజేపీ మాత్రం ఇప్పటికి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయకపోవడంతో ఈ వివాదం ఎక్కడదాకా వెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతున్నారు

**- మొదటి పేజీ తరువాయి**

"సభా సమావేశాల అజెండా బీఏసీ నిర్ణయిస్తుంది. అందరూ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 2019-24 మధ్య జరిగిన అవినీతి, అక్రమాలు, కుంభకోణాల అంశంపై చర్చకు అనుమతిస్తూ మండలి ఛైర్మన్ ఆదేశాలు జారీచేశారు. బీఏసీలో వైసీపీ సభ్యులు అంగీకరించారు. చర్చలో వైసీపీ సభ్యులు 2014-19 మధ్య జరిగిన పాలనపై ఆరోపణలు చేసి.. ఇప్పుడు సమాధానం ఇస్తుండగా వాకౌట్ చేస్తున్నారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోతారు. సమాధానానికి సమయం ఇవ్వరు. మేం సమాధానం ఇచ్చే సమయంలో సభలో ఉండరు. ఇది మొదటిసారి కాదు... పదేపదే ఈ విధంగా చేస్తున్నారు.

గతంలో మార్షల్స్ ను పెట్టి సభను నడిపించిన పరిస్థితి చూశాం. ఇప్పుడు మార్షల్స్ ను పెట్టి బయట ఉన్న సభ్యులను సభకు తీసుకురావాలని ఛైర్మన్ ను కోరుతున్నాం. ఆ అధికారం ఛైర్మన్ కు ఉంది. 2014-19 మధ్య పాలనపై వైసీపీ సభ్యులు మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి కేసులు పెట్టారో చూశాం. చేయని తప్పునకు చంద్రబాబు గారిని 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. మొదట రూ.3వేల కోట్ల కుంభకోణం అన్నారు, తర్వాత రూ.300 కోట్లని, తర్వాత రూ.27 కోట్లు అని అన్నారు. చేయని తప్పునకు జైలుకు పంపారు.

అచ్చెన్నాయుడు గారిని, ధూళిపాళ్ల నరేంద్ర గారిని, కొల్లు రవీంద్ర గారిని, నారాయణ గారిని.. అందరినీ ఇబ్బంది పెట్టారు. చర్చకు మేం సిద్ధంగా

ఉన్నాం. ఇవన్నీ బయటపడతాయని భయపడుతున్నారా? ఆరోపణలు చేసి పారిపోతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మా నాయకులు చేయని తప్పులకు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపేందుకు యత్నించారు. ఆ కేసులపై చర్చించాలి. నాపైనా 23 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. హత్నాయత్నం కేసు పెట్టారు. చర్చకు లేకుండా పారిపోయారు. ఇది సరికాదు" అని నారా లోకేశ్ స్పష్టం చేశారు.

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు

**- మొదటి పేజీ తరువాయి**

కుంభమేళా సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని మరణోత్సవమని చేసి మాట్లాడారని విమర్శించారు. కానీ ఆమె నేతృత్వంలోని ప్రభుత్వం బెంగాల్‌లో జరిగిన రెండు వర్గాల మధ్య పోరును అడ్డుకోలేకపోయిందని యోగి ఆదిత్యనాథ్ చురక అంటించారు.మహా కుంభమేళాలో 66 కోట్లకు పైగా భక్తులు పాల్గొన్నారని, కానీ ఒక్క నేరం జరగలేదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించే సామర్థ్యం యూపీ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. కానీ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. యూపీలో హోలీ వేడుకలను ఆనందంగా

నిర్వహించామని, బెంగాల్‌లో మాత్రం పండుగ సమయాల్లో కర్ఫ్యూను విధిస్తున్నారని విమర్శించారు.

అయినప్పటికీ నేరాలను నివారించలేకపోయారని అన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని అన్నారు. చెడు మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు రావని ఆయన అన్నారు. పాలన అంటే విభజించడం కాదని గుర్తించాలని అన్నారు.

## తప్పు మీది కాదు... ఈవీఎంలది

**- మొదటి పేజీ తరువాయి**

కిలోమీటర్ల పరిధిలో గ్రామంలో ఒకే పాఠశాల ఉండాలా...? గ్రామంలో ఎన్ని బ్రాందీ షాపులైనా, ఎన్ని బెల్ట్ షాపులైనా ఉండొచ్చా...? బాగుందయ్యా బాగుంది అని ఊరంతా గుసగుసలాడుకుంటున్నారని తెలుస్తోంది" అంటూ రోజా సోషల్ మీడియాలో స్పందించారు.

## అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు

**- మొదటి పేజీ తరువాయి**

సభలో మాట్లాడదామంటే మైక్ ఇవ్వడం లేదని వాపోయారు.

అధికార పార్టీ ఇలా చేయడం సరికాదని అన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ప్రశ్నలను కూడా మార్చుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మజ్లిస్ పార్టీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# తెలంగాణ ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ ప్రజాప్రతినిధులకు టీటీడీ శుభవార్త చెప్పింది. ఇకపై తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు కూడా శ్రీవారి దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం కేటాయింపు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజాప్రతినిధులను అప్పటి టీటీడీ పాలకులు, అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలు స్వీకరించే విధానం అమలు కానుంది.సోమ, మంగళవారాల్లో తెలంగాణ సిఫార్సు లేఖపై వీఐపీ బ్రేక్ దర్శనం కేటాయింపు ఉంటుంది. అలాగే బుధ, గురువారాల్లో రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి అవకాశం ఉంటుంది. ఒక ప్రజాప్రతినిధి తాలూకు ఒక సిఫార్సు లేఖపై ఆరుగురికి మించకుండా దర్శన అవకాశం కేటాయించనుంది. ఏపీ ప్రజా ప్రతినిధులకు ఇకపై సోమవారం దర్శనానికి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. దానికి బదులుగా ఆదివారం దర్శనం కోసం శనివారం నాడు టీటీడీ లేఖలు స్వీకరించనుంది. సుదీర్ఘంగా చర్చించి, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు టీటీడీ వెల్లడించింది. ఈ మార్పులను దృష్టిలో ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని భక్తులను టీటీడీ కోరింది.

## వైసీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో రూ. 250 కోట్ల అవినీతి

**- మొదటి పేజీ తరువాయి**

బయటపడ్డాయని, ఉపాధి హామీ కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు.

ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరులోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం అనేది కేంద్రం పరిధిలో ఉంటుందని పవన్ వెల్లడించారు.

## గోమాతల్లో మాగ్నెటిక్ పవర్ ఉంటుంది... అది క్రిములను నిర్మూలిస్తుంది

**- మొదటి పేజీ తరువాయి**

గ్రామంలో తులసి గోశాల నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా కటారియా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోవులను గౌరవించడం మన సంస్కృతిలో భాగమని, గోవుల సంక్షేమం కోసం మరింత కృషి జరగాలని, పరిశోధనలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పూర్వం గోవులను సంరక్షించడం ద్వారా తల్లులు ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. గతంలో రాజస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన కటారియా, గోవుల ప్రాముఖ్యతను ప్రపంచం గుర్తిస్తుందని, ప్రతి ఇంట్లో వాటిని రక్షించే రోజు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గోవులను సంరక్షించకపోతే దేశంలో వ్యవసాయం నాశనమవుతుందని ఆయన అన్నారు. పాఠ్యాంశాల్లో గోవుల గురించి చేర్చకపోవడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.

అవినీతిని నిర్మూలించడానికి మోదీ నాయకత్వం వహించడం దైవ సంకల్పమని కటారియా అభివర్ణించారు. గతంలో పేదలకు చేరాల్సిన నిధులు అవినీతి కారణంగా చేరలేదని ఆయన అన్నారు.

## అందులో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నా: సీఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ పై నేడు ఏపీ అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, 10 సూత్రాలు నిర్దేశించుకుని స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నామని చెప్పారు. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలతో దేశం అభివృద్ధి బాటలో ముందుకు పోతోందని... ఈ సంస్కరణల్లో ఒక శాతం నా భాగస్వామ్యం ఉన్నందుకు గర్విస్తున్నానని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ప్రపంచవ్యాప్తంగా భారతీయులు నెంబర్ వన్ గా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి అప్పటికి వందేళ్లు పూర్తవుతాయని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం, టెక్నాలజీ, పీ4 వంటి అంశాలను విజన్ డాక్యుమెంట్ లో పొందుపరిచామని తెలిపారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మున్సిపాలిటీ, మండలాల వారీగా విజన్ ప్రణాళిక సిద్ధమైందని అన్నారు. సచివాలయం యూనిట్ గా తీసుకుని ప్రణాళిక అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్టు సీఎం చంద్రబాబు వెల్లడించారు.ప్రజల సామాజిక ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అంచనాలు రూపొందిస్తామని తెలిపారు. ప్రజలే ఆస్తిగా నియోజకవర్గాల ప్రోగ్రెసివ్ విజన్ రూపొందించామని చెప్పారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. కుటుంబ జీవన ప్రమాణాలు పెరిగేలా ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేస్తున్నట్టు వివరించారు. చేపలు ఇవ్వడం కాదు... చేపలు పట్టేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యం, తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రతి కుటుంబానికి నివాస స్థలం, ఇల్లు, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యమని అన్నారు. సురక్షిత నీరు, గ్యాస్ కనెక్షన్ ఇలా అన్ని సౌకర్యాలు అందడమే లక్ష్యం అని వివరించారు. రానున్న రోజుల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పత్తి రంగాలు గేమ్ చేంజర్ లా మారతాయని స్పష్టం చేశారు. సంపద సృష్టికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, పరిశ్రమలు తీసుకురావడమే బాధ్యతగా ఎమ్మెల్యేలు పనిచేయాలని చంద్రబాబు సూచించారు. గత ప్రభుత్వం తరహాలో పరిశ్రమలను తరిమేయొద్దని అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్ లో పెట్టగలిగామని, ఇలాంటి సమయంలో దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పేర్కొన్నారు. 1990లోనే సమైక్యాంధ్ర ప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకొచ్చామని, చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందని వెల్లడించారు. ప్రధాని మోదీ వికసిత భారత్-2047ని అమలు చేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర విజన్-2047ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేలను భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లకు రూపకల్పన చేస్తున్నట్టు వివరించారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారడమే లక్ష్యమని, తలసరి ఆదాయం రూ.55 లక్షలు సాధించేలా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేశామని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు.

## ముగిసిన ఏపీ క్యాబినెట్ భేటీ... చంద్రబాబు ఛాంబర్ కు వెళ్లిన పవన్

**- మొదటి పేజీ తరువాయి**

కల్పిస్తూ ఆమోదం తెలిపింది. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో రెన్యూవబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ పచ్చజెండా ఊపింది. పలు సంస్థలకు భూకేటాయింపులకు కూడా నేటి కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. అటు, ఎస్సీ వర్గీకరణపై రాజీవ్ రంజన్ మిశ్రా సమర్పించిన నివేదికకు కూడా కేబినెట్ ఆమోదించింది. రాష్ట్రాన్ని యూనిట్ గా వర్గీకరణ చేయాలని నివేదిక కమిషన్ ఇవ్వగా, జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేయాలన్న ఎమ్మెల్యేల ప్రతిపాదనపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకోవాలని నిర్ణయించారు. 2026 జనాభా లెక్కలు వచ్చాక జిల్లాను యూనిట్ గా తీసుకుని వర్గీకరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి జాతీయ ఎస్సీ కమిషన్ కు పంపాలని నిర్ణయించారు. బుడగజంగాలు, మరో కులాన్ని ఎస్టీల్లో చేర్చేందుకు తీర్మానం చేయాలని నిర్ణయించారు. వైఎస్సార్ జిల్లాను వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చుతూ నేటి కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. పెనమలూరులోని తాడిగడప మున్సిపాలిటీకి వైఎస్సార్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు.

# కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ

**- మొదటి పేజీ తరువాయి**

మెమొరాండం అందించారు. అలాగే బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీ నేతలను కోరారు. వీరి భేటీపై సోషల్ మీడియాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి. కాగా, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారన్న కారణంతో మల్లన్నను ఈ నెల 1న పార్టీ నుంచి కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 5న టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఫిబ్రవరి 12లోపు వివరణ ఇవ్వాలని పేర్కొంది. అయితే, తీన్మార్ మల్లన్న నుంచి ఎలాంటి వివరణ రాలేదు. అందుకే పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.



## పరీక్ష కేంద్రాలను
# తనిఖీ చేసిన కలెక్టర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం గట్టి భద్రత మధ్య ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. రెగ్యులర్ పరీక్షలు 183 కేంద్రాలలో, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు 23 కేంద్రాల్లో జరిగాయి. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అధికారులు కల్పించారు. ఒంగోలులోని రామ్ నగర్ లో ఉన్న మునిసిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

పెన్ పవర్
ప్రకాశం

# తహశీల్దారు కార్యలయ ప్రాంగణం బాగుపడింది

## పెన్ పవర్ కథనానికి స్పందన, శ్రమించిన తళారీలు




**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 17**

పారిశుధ్యానికి పాతర వేస్తు ఏపుగా పెరిగిన పిచ్చిచెట్లతొ తహశీల్దారు కార్యలయం ఎండిపొయిన పొలాన్ని తలపిస్తున్నా తీరుపై, పెన్ పవర్ దినపత్రిక ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. సోమవారం కార్యలయం పరిసర ప్రాంతాలలో చెత్త చెదారాలను శుబ్రం చేసి,నాలుగు అడుగుల మేర పెరిగిన పిచ్చిచెట్టను తలారిల సహాయంతొ తొలగించారు.దీంతొ పెన్ పవర్ దినపత్రికకు,అధికారుల స్పందనకు పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.





# బెల్ట్ పై.. దాడులేవీ.!

**దండకాలతో సరి**
**ఎస్ఈబీ తీరు మారింది**
**దాడుల్లో సివిల్ పోలీసులే మిన్న**
**గ్రామాల్లో జోరందుకున్న**
**గొలుసు దుకాణాలు**

**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 17**

అవినీతిని అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కు అవినీతి చెదల పట్టింది. నాటు సారా, ఇసుక, గంజాయి అక్రమ తరలింపు, పేకాట లాంటి జూద కార్యక్రమాలను అడ్డుకునేందుకు ఎ క్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి ఎస్ఈబీని ఏర్పాటు చేశారు. బెల్ట్ షాపులను అరికట్టవలసిన ఎస్ఈబీ పోలీసులు మామూళ్ల మత్తులో మునిగిపోడంతో మండలంలో బెల్ట్ షాపులు జోరందుకున్నాయి. సివిల్ పోలీసులే అప్పుడప్పుడు దాడులు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. మండలంలో18 పంచాయతీలు ఉన్నాయి. దాదాపు అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు ఉన్నాయని తెలు స్తుంది. ఎక్కడెక్కడ ఎన్ని బెల్ట్ షాపులు ఉన్నాయో సంబంధిత అధికారులకు పక్కా సమాచారం తెలియకుండా పోలేదని పలువురు అంటున్నారు. గ్రామాల్లో 24 గంటలు ఏ సమయంలో మద్యం కావాలన్నా దొరుకుతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి .గతంలో కొన్ని గ్రామాల్లో నాటు సారా, గంజాయి , నాటు సా రా కాస్తున్నారని సమాచారం రావడంతో అప్పటి పోలీసన్నలు దాడులు నిర్వహించారు. కాగా సెబ్ ఏర్పాటు చేసిన మొదటి రోజుల్లో ఈ ప్రాంతాల్లో పలు దఫాలుగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు పరిస్థితి అలానే ఉన్నా సెబ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.ఇది పలు విమర్శలకు తావిస్తోంది. మండలంలో ఇంత జరుగుతున్నా సెబ్ మౌనం వహిస్తుంది. రాత్రి అయితే రోడ్డు మీదనే మద్యం తాగి జనం చిందులేస్తుంటారు. ఏ బ్రాండ్ మద్యం కావాలన్నా పక్కనే ఉన్న బెల్ట్ షాపులో దొరుకుతుందని జనం చెబుతున్నారు. మండలంలోని ఓ గ్రామంలో 24 గంటలు మద్యం దొరికే ఓ బెల్ట్ షాప్ పై ఇటీవల సివిల్ పోలీసులు దాడులు చేశారు. కానీ ఆ విషయం బయటకు రాకుండా మేనేజ్ చేశారు. మద్యం భారీగా స్వాధీనం చేసుకున్నరని సమాచారం? బెల్ట్ షాపు నిర్వాహనుడుతో బేరాలకు దిగి ముడుపులు తీసుకుని వదిలేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీరిపై న మ్మకం లేకపోవడంతో ప్రజలు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నారు. తమ గ్రామాల్లో మద్యం విక్రయాలు జోరుగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు గట్టి చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.



## వారం రోజుల తర్వాత వీధిలలో పర్యటించిన
# చెత్త సేకరణ వాహనం

**చెత్త సేకరణ వాహనం పర్యటించకపోవడంతో వీధుల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం.**
**ఇళ్లలోని డస్ట్ బిన్లు నిండిపోవడంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు.**
**వారం రోజుల తర్వాత సోమవారం సాయంత్రం వీధుల్లో పర్యటించిన చెత్త సేకరణ ట్రాక్టర్.**





**కొమరోలు పెన్ పవర్ మార్చి 17.**

కొమరోలు లోని పలు వీధులలో గత వారం రోజులుగా చెత్త సేకరణ వాహనం పర్యటించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు అసౌకర్యానికి గురి అయ్యారు. కొమరోలు గ్రామపంచాయతీ కి చెందిన పారిశుద్ధ్య కార్మికులకు చెత్త సేకరణ వాహనం, ట్రాక్టర్లు ,రిక్షాలు అప్పగించి వీధులను కేటాయించారు .దీనితో వారు ఉదయం వేళల్లో వీధుల్లో పర్యటిస్తూ చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేవారు. అయితే కొమరోలు లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సినిమా హాలు ముందు భాగాన ఉన్న వీధులు, ఇస్లాంపేటలోని కొన్ని వీధులకు కేటాయించిన ప్రభుత్వము మంజూరు చేసిన చెత్త సేకరణ వాహనం రోజు మార్చి రోజు పర్యటించేది. అయితే గత వారం రోజులుగా ఆ వాహనం వీధులలో పర్యటించకపోవడంతో ఇళ్లలో ఉన్న డస్ట్ బిన్లు చెత్తాచెదారంతో నిండిపోవడంతో ప్రజలు అసౌకర్యనికి గురయ్యారు. దీనితో కొందరు చెత్తాచెదారాన్ని వీధుల్లోని ఖాళీ స్థలాలలో వేయవలసి వచ్చింది. మరికొందరు మరో విధులలో పర్యటిస్తున్న చెత్త సేకరణ వాహనాలు వద్దకు వెళ్లి చెత్తను వేసి వచ్చే వారు . కాగా వారం రోజుల తరువాత ఈ నెల 17వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చెత్త సేకరణ ట్రాక్టర్ ఆంధ్ర గ్రామీణ బ్యాంకు వీధి సినిమా హాల్ వీధిలో ఇస్లాంపేటలోని వీదులలో పర్యటించడంతో అందుబాటులో ఉన్న ప్రజలు తమ ఇళ్లలో పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లో వేశారు. చెత్త సేకరణ వాహనం పర్యటించకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పారిశుద్ధ కార్మికులను ప్రశ్నించారు .అయితే చెత్త సేకరణ వాహనానికి సంబంధించిన టైర్లు పూర్తిగా దెబ్బతిని నిరుపయోగంగా మారడంతో చెత్త సేకరణ వాహనం నిలిచిపోయిందని పారిశుద్ధ్య కార్మికులు ప్రజలకు తెలిపారు. దీనితో సదరు వాహనం కొమరోలు లోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అలంకారప్రాయంగా ఉండిపోవలసి వచ్చింది. కావున గతంలో వలె చెత్త సేకరణ వాహనం వీధులలో పర్యటించే విధంగా చర్యలు తీసుకోవాలని పలు వీధుల ప్రజలు కోరుతున్నారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయరా!

## - ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ శాఖ,పోస్టులు భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర పిలుపు లో భాగంగా సోమవారం స్పందన లో జిల్లా కలెక్టర్ అన్సారి కి ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారని, కానీ నోటిఫికేషన్ వెలుబడలేదన్నారు. నోటిఫికేషన్ లేక లక్షలాదిమంది నిరుద్యోగులు కోచింగ్ సెంటర్లో లక్షల్లో ఫీజులు చెల్లించి నోటిఫీకేషన్ వెలువడక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అదేవిధంగా అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం, నెల్లూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల పోస్టులలో అన్యాయం జరిగిందని తగిన పోస్టులు మంజూరు చేయలేదని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారనీ వారు అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకువెళ్లి అభ్యర్థులకు న్యాయం జరిగేలా అన్ని జిల్లాలకు స్థానిక అవసరాల రీత్యా పోస్టుల మంజూరు జరిగేలా , త్వరితగతిన డీఎస్సీ నోటిఫికేషన్ అన్ని వివరాలతో వెలువడేలా కృషి చేయాలని లేనిపక్షంలో అఖిల భారత యువజన సమాఖ్య ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఎస్ రామాంజి యాదవ్, హరికృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# నూతన రైలు మార్గాలను నిర్మించాలి

**- అన్ని రైళ్లలో జనరల్ బోగీల సంఖ్య పెంచాలి**
**- ఆంధ్రప్రదేశ్ లో పలు రైల్వే ప్రాజెక్టులపై పార్లమెంటులో మాట్లాడిన మాగుంట**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**



1.26 వేల కిలో మీటర్ల రైల్వే లైన్లతో ప్రపంచంలోనే అగ్రగామిగా భారతదేశం అతి పెద్ద రైల్వే నెట్ వర్క్ కలుగుటకు కృషి చేస్తున్న మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైశ్నవ్ కి పార్లమెంటులో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు 2047 విజన్ తో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా విశాఖపట్నం రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ తదితర రైల్వే ప్రాజెక్టులకు 89 వేల కోట్లతో 5,560 కిలో మీటర్ల మేర సాధించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలో అమృత్ భారత్ క్రింద గుంటూరు డివిజన్ లో 4 స్టేషన్లు, విజయవాడ డివిజన్ లో 2 స్టేషన్లను ఆదునీకరణ పనులు వేగవంతం చేసి పూర్తిచేయాలని, నడికుడి - శ్రీ కాళహస్తి రైల్వే లైన్ కనిగిరి వరకు పూర్తయినందున హైదరాబాదు నుండి కనిగిరి వరకు డెమో రైళ్ళను నడపాలని, కోవిడ్ సమయంలో నిలుపుదల చేసిన రైళ్లను అన్ని స్టేషన్లలో నిలుపుదలచేయాలని, అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు తక్కువగా వుండి సాధారణ ప్రజలు పడు ఇబ్బందులు తొలగించుటకు అన్ని రైళ్ళలో జనరల్ బోగీలు పెంచాలని, ఒంగోలు - దొనకొండ మరియు మార్కాపురం - శ్రీశైలం నూతన రైలు మార్గాలను నిర్మించాలని, అన్ని రైళ్ళ భోగీలను ఆధునీకరించాలని, అన్ని రైల్వే కార్యక్రమాలకు సంబంధిత పార్లమెంటు సభ్యులను విధిగా ఆహ్వానించాలని కోరారు.

## విజయ్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ప్రారంభించిన బోండా ఉమ, దారపనేని





**పామూరు, పెన్ పవర్,మార్చి17.**

పామూరు మండలం వాస్తవ్యులు డాక్టర్ చెనికల శ్రీనివాసులు సోమవారం విజయవాడలో నూతనంగా విజయ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బోండా ఉమామహేశ్వరరావు, దారపనేని చంద్రశేఖర్ డాక్టర్ చెనికల శ్రీనివాసులను అభినందించారు. డాక్టర్ చెనికల శ్రీనివాసులు బోండా ఉమామహేశ్వరరావు ను, దారపనేని చంద్రశేఖర్ ను దుశ్యాలవ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ టిడిపి నాయకులు దేవరపు మాల్యాద్రి,నూతలపాటి బాల వెంగయ్య, లక్ష్మయ్య, రాము, వెంకటేశ్వర్లు,చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, వెంకటయ్య, మల్లికార్జునరావు, డబ్బుగోట్టు కృష్ణయ్య, మానం మల్లికార్జునరావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ చెనికల నాగార్జున , భాను హాస్పిటల్ జనరల్ మెడిసిన్ డాక్టర్ శ్రీనివాస్, చెనికల కుటుంబ సభ్యులు, డాక్టర్లు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 6 అర్జీలు

### భూ సమస్యల పరిష్కరించాలంటూ అర్జీలు దాఖలు చేసిన రైతులు.









**కొమరోలు పెన్ పవర్ మార్చి 17.**

కొమరోలు లోని తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమానికి ఆరు అర్జీలు అందా యని కొమరోలు తాసిల్దారు డి భాగ్యలక్ష్మి తెలిపారు. ఆ సందర్భంగా రైతులు తాము ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు దాఖలు చేశారు. అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన కందుల చిన్న సింగర్ రెడ్డి తన పొలానికి సర్వే చేయించి పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ అర్జీ దాఖలు చేశారు. రెడ్డి చర్ల గ్రామానికి చెందిన వై కేశమ్మ తనకు మంజూరు చేసిన ప్రభుత్వ భూమి ఆక్రమణ గురి కాకుండా బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీ దాఖలు చేశారు .తమకు ఉమ్మడిగా ఉన్న పొలాన్ని సర్వే చేసి హద్దులు నిర్ణయించి తాము భాగ పరిష్కారాలు చేసుకునేందుకు సహకరించాలని కోరుతూ చింతలపల్లి గ్రామానికి చెందిన వ సుబ్బరాయుడు అర్జీ సమర్పించాడు. కొమరోలు కుచెందిన గోడికొండమ్మ, తన పేరు మీద ఉన్న పొలం ఆన్లైన్ లో మరొకరి పేరుతో నమోదయి ఉన్నదని అందువల్ల తన పొలాన్ని తన పేరుపై ఆన్లైన్ చేయాలని అర్జీ సమర్పించింది .సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో తాసిల్దార్ భాగ్యలక్ష్మి తో పాటు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎంఇఓ కొండారెడ్డికి మాతృ వియోగం

### నివాళులర్పించిన ఉపాధ్యాయులు



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 17**

చంద్రశేఖరపురం ఎంఇఓ రాజాల కొండారెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది.ఆయన మాతృ మూర్తి రాజాల లక్ష్మమ్మ కనిగిరిలో రాత్రి తుది శ్వాస విడిచారు. చంద్ర శేఖర పురం మండలంలోని ఉపాధ్యాయులు షేక్ నాయాబ్ రసూల్, యల్. అంతోని, డి సుబ్బరాయుడు, జి రామకృష్ట, కె. చెన్నయ్య పలువురు పాల్గొని లక్ష్మమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళ్ళులర్పించారు కొండారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మోటార్ బైక్ ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

### తాటిచెర్ల గ్రామానికి చెందిన గంగిపోవు గురువయ్య మృతి.

### బేస్తవారిపేట నుంచి తాటిచెర్లకు వస్తుండగా ముత్తరాసు పల్లి గ్రామ సమీపంలో ప్రమాద ఘటన.

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై నాగరాజు.





**కొమరోలు పెన్ పవర్ మార్చి 17.**

బేస్తవారిపేట నుంచి తాటిచెర్ల గ్రామానికి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో తాటిచెర్ల గ్రామానికి చెందిన గంగిపోగు గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన జరిగింది. మృతుడి సోదరుడు తాటిచెర్ల గ్రామం మాజీ సర్పంచ్ గంగిపోగు అలెగ్జాండర్ ఇచ్చిన ఫిర్యాదును ఆధారంగా చేసుకుని కొమరోలు పోలీసులు అందించిన వివరాల మేరకు తాటిచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగిపోవు అలెగ్జాండర్ సోదరుడు గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్ బేస్తవారిపేట లో బేల్దారి పనులకు వెళుతూ ఉంటాడు ప్రతిరోజు ఉదయం తన మోటార్ బైక్ పనులకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండేవాడు అదే క్రమంలో ఆదివారం ఉదయం బేస్తవారిపేటకు వెళ్లిన గురువయ్య ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని ఉత్తరాసుపల్లె బస్ స్టేజి సమీపంలో గురువయ్య మోటార్ బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది. ఆ ప్రమాదంలో మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తాపడగా గురువయ్య తలకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. అలెగ్జాండర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కొమరోలు ఎస్సై జె. నాగరాజు తెలిపారు. మోటార్ బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగిందా? లేక మోటార్ బైక్ పై వేగంగా వస్తున్న గురువయ్య ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే ప్రయత్నంలో సడన్ బ్రేక్ వేయడంతో మోటార్ బైక్ అదుపుతప్పి బోల్తా పడి ప్రమాదం జరిగిందా ?అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు.

## 12వ పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయాలి

### పెన్షనర్స్ సమస్య లు పరిష్కరించాలి

### తహసీల్దార్ కు వినతి పత్రం అందచేసిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు



**గిద్దలూరు పెన్ పవర్. మార్చ్ 17**

2023 జూలై నుండి పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉంది కాని ప్రభుత్వం ఇంత వరకు ఆ దిశ గా అడుగులు వేయలేదని గిద్దలూరు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆరోపిస్తూ గిద్దలూరు తహసీల్దార్ ఎమ్.ఆంజనేయ రెడ్డి సోమవారం నాడు వినతి పత్రం సమర్పించారు. జూలై 2023 నుండి పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేసి కమీషనర్ ను నియమించి ఐ ఆర్ ను ప్రకటించాలని ఆ వినతి పత్రం లో కోరారు. డి ఆర్ బకాయిలు, పి ఆర్ సి బకాయిలు వెంటనే ఇప్పించాలని కోరారు. ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల న ఆ సొమ్ము పొందకుండానే చాలా మంది విశ్రాంత ఉద్యోగులు మరనిస్తున్నారని వారు పేర్కొన్నారు.గత పి ఆర్ సి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పూర్వ పద్దతి లో 70 సంవత్సరాల కు 10 శాతం ,75 సంవత్సరాల కు 15 శాతం పునరుద్ధరణ చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ హెచ్ ఎస్ కార్డుల పై వైద్యం చేయబోమని వైద్య శాల ల యజమానులు చెప్తున్నారని ,మెడికల్ రియ%ళి%బర్సుమెంట్ పై వైద్య %ళి% చేయించుకోమని వైద్యాధికారులు సలహా ఇస్తున్నార ని ఐతే ఆర్థిక వెసులుబాటు లేక చాలామంది వైద్యం చేయించుకోలేక పోతున్నారని ఆ వినతిపత్రం లో కోరారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ఈ హెచ్ ఎస్ పై కార్డ్ లెస్ వైద్యం పూర్తి స్థాయిలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.వయోవృద్ధులైన విశ్రాంత ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించి తమ జీవితాల లో వెలుగులు నింపాలని వారు ఆ వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జెనెరల్ సెక్రెటరీ ఎమ్.భాస్కర్ రెడ్డి, ఆ సంఘం నాయకులు సూరే కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి విశ్రాంత ఉద్యోగుల విన్నపం

### న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ మార్చి 17**

ప్రభుత్వంలో వివిధ శాఖలలో ఉద్యోగాలు చేసి సేవలందించి, పదవి విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులుగా జీవితాలు గడుపుతున్న తమ న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును విశ్రాంత ఉద్యోగులు కోరుతున్నారు. సోమవారం డిమాండ్లతొ కూడిన వినతి పత్రాన్ని డిప్యూటి తహశీల్దారు నలగాటి మల్లికార్జున నాయుడుకు అందించారు.ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు సి హెచ్ బాదరయ్య మాట్లాడుతు 12వ పి ఆర్ సి నివేధిక మరియు పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నామన్నారు.2018 నుండి2024 వరకు రావలసిన బకాయిలు



,11వ పి ఆర్ సి బకాయిలు వెంటనే చెల్లించాలని,ఇప్పటికే అనేక మంది ఆ బకాయిలు తీసుకోకుండానే మరణించారని అన్నారు.గత పి ఆర్ సిలో తగ్గించిన అదనపు క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ పూర్వ పద్దతిలో 70 సంవత్సరాలకు పదిశాతం,75 సంవత్సరాలకు 15 శాతం పుణరుద్దరించాలని డిమాండ్ చేసారు.2023 నుండి పిఆర్ సి కమీషన్ ఏర్పాటు చేయవలసి ఉండగా నిర్లక్ష్యం చేస్తున్నారని, కమీషన్ ఏర్పాటుచేసి ఐఆర్ ప్రకటించాలని అన్నారు. వృధ్యాప్యంలో తమకు ఇ హెచ్ యస్ కార్డుపై వైధ్యం అందడంలేదని ఆర్ధిక వెసులుబాటు లేక వైధ్యం చేయించుకోలేక పోతున్నామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి విశ్రాంత ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి షేక్ అమీన్ సాహెబ్ ,తాళ్ళపల్లి సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఏలూరి జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన

## పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారథ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ ఫెయిర్ కు 220 మంది యువతీ యువకులు హాజరు కాగా 55 మంది సెలక్ట్ అయ్యారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి మార్టూరు మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు పూలమాల వేసి ఇంటర్వ్యూలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సొంత ఖర్చులతో ఒక ఫౌండేషన్ ఏర్పాటు చేసి,దానికి అనుసంధానంగా మరో కంపెనీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకుని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు.

ఏపీ లో యువతకు రానున్న మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పినే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అభ్యర్థులకు చదువుతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఉపాధి ఎక్కువగా ఉండే కోర్సులను నేర్చుకోవటంతో పాటు ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. క్రమశిక్షణ పట్టుదల కఠోర శ్రమతో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ కో కార్తీక్, బెజ్జం అఖిల్, మండల అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఆడుసుమల్లి శ్రీను, సీతారామయ్య, శ్రీను లు పాల్గొన్నారు.

# మొదలైన పదవ తరగతి పరీక్షలు


– ఉత్సాహంగా పరీక్ష రాసిన విద్యార్థి విద్యార్థులు




**పెన్ పవర్ తర్లుపాడు మార్చి 17**

ఈ విద్యా సంవత్సరానికి పదవ తరగతి పరీక్షలు మండల కేంద్రమైన తర్లుపాడు మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా మొదలయ్యాయి. మండల కేంద్రమైన తర్లుపాడు మండలంలో లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒక పరీక్ష కేంద్రం గాను, తుమ్మలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరో పరీక్ష కేంద్రం గాను ఎంపిక చేశారు. తర్లుపాడు పరీక్ష కేంద్రంలో;;మొత్తం 173 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 169 విద్యార్థులు హాజరయ్యారు, నలుగురు విద్యార్థులు గైహాజరు అయ్యారని, అలాగే తుమ్మలచెరువు పరీక్ష కేంద్రంలో మొత్తం158 విద్యార్థులకు గాను 157 మంది విద్యార్థులు హాజరయ్యారని ఒక విద్యార్థి మాత్రమే గైహాజరయ్యారు అని, అధికారులు తెలియజేశారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా ఎస్సై బి. బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు త్రాగునీటిని ఏర్పాటు చేశారు. తుమ్మల చెరువు పరీక్ష కేంద్రం వద్ద కస్టోడియన్ అండ్;;సెట్టింగ్ స్క్వాడ్;;బి.వెంకటేశ్వర్ల నాయక్ పర్యవేక్షణలో;;విద్యార్థులు ఎటువంటి మాస్ కాపీంగులకు పాల్పడకుండా దగ్గరుండి తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# 19 న శ్రీ హర్షిణి డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 17**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 19వ తారీఖున శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్ , ఒంగోలు నందు 50 కు పైగా బహుళ జాతీయ కంపెనీలతో నిర్వహించబోతున్న సంకల్ప్ – మెగా జాబ్ మేళా కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ప్రకాశం జిల్లా యువతకు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తెలియజేశారు. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి ఒంగోలు నియోజకవర్గం, జిల్లాలోని పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన 18 సంవత్సరముల నుంచి 30 సంవత్సరముల మధ్య గల నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నెలకు జీతం 12,000 నుంచి 35,000 వరకు ఇవ్వబడుతుందని, అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా క్రింద తెలుపబడిన వెబ్సైట్ లింక్ నందు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జయ రవితేజ యాదవ్ తెలియజేశారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి, ఎం.శ్రీను, షేక్ భాష, ప్లేస్మెంట్ ఆఫీసర్, ఈ .శ్రీనివాసచారి,కె. సాయి ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ లింకు:https://naipunyam.ap.gov.in/ మరిన్ని వివరములకు ఈ క్రింద తెలుపబడిన ఈ. విద్యాసాగర్ : 798924438, షేక్. బాషా: 9963005209 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# శ్రీనారాయణస్వామి వారి ఆలయం ఆదాయం రూ. 1,31,612/-



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 17**

మండల పరిధిలోని మిట్టపాలెం లో వెలిసియున్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,31,612/– ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.56,790/–, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,830/– , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.42,992/– శ్రీ స్వామి వారికి శ్రీపాదాకానుకగా చెల్లించిన ఆదాయం రూ.9,000/– రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు శాశ్వత అన్నదానమునకు విరాళంను చంద్రశేఖరపురం మండలం దర్శి గుంటపేట వాస్తవ్యులు మితెకేల ఆదినారాయణ, కుమారి 10,116 రూపాయలు అందజేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గంగెపోగు గురువయ్య కుటుంబాన్ని పరామర్శించిన గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు

ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వైసీపీ కార్యకర్త గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు.




**కొమరోలు పెన్ పవర్ మార్చి 17**

ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాటిచెర్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త గంగెపోగు గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్ కుటుంబాన్ని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు పరామర్శించారు.తాటిచెర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గంగిపోగు అలెగ్జాండర్ సోదరుడు గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్ ఆదివారం సాయంత్రం బేస్తవారిపేట నుంచి తన మోటార్ బైక్ పై తాటిచెర్లకు వస్తుండగా మార్గమధ్యంలో ముత్తరాసుపల్లె సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో మోటారు బైకు నడుపుతున్న గురువయ్య తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ మేరకు మాజీ సర్పంచ్ అలెగ్జాండర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వైసీపీ కార్యకర్త గంగిపోగు గురువయ్య అలియాస్ ఫ్రాన్సిస్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సమాచారం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి అన్న రాంబాబు సోమవారం తాటిచెర్ల గ్రామానికి వెళ్లి మృతుడు గంగిపోవు గురువయ్య తల్లిదండ్రులను భార్యను సోదరుడు అలెగ్జాండర్ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ధైర్యం చెప్పారు.గురువయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.తాటిచర్ల పంచాయతీలో ఒక చురుకైన కార్యకర్తను తమ కోల్పోయామని, గురువయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లుగా అన్నారాంబాబు తెలిపారు. ఆ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 38 మందికి కారుణ్య నియామకాలు



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య కోటాలో అర్హులైన 38 మందికి సోమవారం గ్రీవెన్స్ హాలు ఆమె నియామక పత్రాలను అందించారు. ప్రభుత్వ సర్వీస్ లోకి వస్తున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వృత్తిపరమైన నైపుణ్యం పెంచుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించిన గిద్దలూరు సీఐ రామకోటయ్య

*కొమరోలు పట్టణంలో నిర్వహిస్తున్న మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి పోలీసులకు,*
*కేంద్రాల నిర్వాహకులకు సలహాలు సూచనలు ఇచ్చిన సీఐ.*
*ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.*
*పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుమి కూడా రాదు.*





**కొమరోలు పెన్ పవర్ మార్చి 17.**

కొమరోలు పట్టణంలో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల మూడు కేంద్రాలను సోమవారం గిద్దలూరు సీఐ జే రామకోటయ్య సందర్శించి పరిశీలించారు. సోమవారం నుంచి ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా కొమరోలు పట్టణం లోని ప్రభుత్వ హైస్కూలు ,సర్వైట్ హై స్కూల్ ,నరేష్ రెడ్డి హైస్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు కేంద్రాలలో 450 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. సోమవారం తెలుగు పరీక్షను నిర్వహించారు .ఆ సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటల సమయంలో గిద్దలూరు సీఐ జే రామకోటయ్య ఆకస్మికంగా పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వెలుపల ప్రజలు ఎవరూ లేకుండా నిర్మానుష్యంగా కనిపించడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందువల్ల పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల దూరంలో ప్రజలు గుంపులుగా ఉండకూడదని ఆయన తెలిపారు .పరీక్షల నిర్వహణకు ఎలాంటి అవరోధం కలిగించిన ,అక్రమాలకు పాల్పడిన, శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన అలాంటి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రామకోటయ్య హెచ్చరించారు. ఆ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు మహిళా పోలీసులకు సీఐ రామకోటయ్య పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కాగా పరీక్షలు ప్రారంభమైన సమయం నుంచి ముగిసేంతవరకు కొమరోలు ఎస్సై జె. నాగరాజు ,ఏఎస్ఐ పవన్ కుమార్ తమ సిబ్బందితో పరీక్షా కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు కూడా కొమరోలు లోని మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష కేంద్రాల లోపల వెలుపల ప్రశాంత వాతావరణ కనిపించడంతో వారు సంతృప్తి వ్యక్తం చేసి వెళ్లారు.

# పొదిలిలో ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు



**పొదిలి, పెన్ పవర్ మార్చి 17**

పొదిలిలో సోమవారం నాడు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహణ కోసం పట్టణంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నిర్మల ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆల్ఫా పాఠశాల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు మొత్తం 934 మంది విద్యార్థులు పరీక్షల కు హాజరవుతున్నారు కాయ పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులను ఏర్పాటు చేశారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నామని అందుకోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకోవడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసులు రెడ్డి తెలిపారు పట్టణంలోని పరీక్షా కేంద్రాల వద్ద పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి వేమన నేతృత్వంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## బేస్తవారిపేటలో ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

ఎంఈఓ సివి రమణారెడ్డి





**బేస్తవారిపేట, పెన్ పవర్ మార్చి 17:**

బెస్తవారిపేట మండలంలోని మూడు పరీక్ష కేంద్రాల్లో సోమవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30వరకు పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి సివి రమణారెడ్డి తెలిపారు. సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు బేస్తవారిపేటలోని బాలుర బాలికల ఉన్నత పాఠశాల లతోపాటు మండలంలోని పిట్టకాయ గుళ్ళ గ్రామం పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహణ చేపట్టడం జరిగిందన్నారు. పిట్టకాయ గుల్ల పరీక్షా కేంద్రంలో 139 విద్యార్థులకు గాను 138 మంది హాజరైనట్లు, బేస్తవారి పేట బాలుర ఉన్నత పాఠశాలలో142 విద్యార్థుల విద్యార్థులకు గాను 141 మంది హాజరయ్యారు. బాలికల ఉన్నత పాఠశాలలో 191 మంది విద్యార్థులకు గాను 190 మంది హాజరైనట్లు వారు తెలిపారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.పదో తరగతి మొదటి రోజు పరీక్షలు ప్రారంభం కావడంతో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో పరీక్షా కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## విద్యార్థులకు పెన్నులు, ఫ్యాడ్లు పంపిణి చేసిన ఎస్ఎంసీ చైర్మన్



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 17**

పుల్లల చెరువు మండలం మురికీమళ్ల ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థి,విద్యార్థినిలకు పెన్ను ఫ్యాడ్లు ఎస్ఎంసీ చైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అందజేశారు.ఈ సంధర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలకు,మీ గ్రామానికి,తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన అన్నారు.చదువు మనిషి యొక్క జీవన శైలిని,సంస్కారాన్ని, నడవడికను,మారుస్తుందని సమాజంలో గౌరవాన్ని పెంచుతుందని అదేవిధంగా చదువు ద్వారా వ్యక్తి యొక్క జీవన శైలిని, ఆర్థిక పరిస్థితులను, గౌరవాన్ని, వాళ్ళ కుటుంబ పరిస్థితులను, వ్యవస్థలోని మార్పును మనం గమనించవచ్చు. తద్వారా మీ చుట్టూ ఉన్న సమాజం కూడా అభివృధి చెందుతుంది. పేద విద్యార్థులకు చదువే ఆస్తి మీ భవిష్యత్ కు మీరే భాద్యులు.పదవ తరగతి పరీక్షలకు సిద్దమవుతున్న ప్రతి విద్యార్థి ప్రశాంతముగా,ఏ వత్తిడి లేకుండా,పరీక్షలు వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, భవిష్యత్తులో విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించాలని, తల్లితండ్రులకు, మీ పాఠశాలకు,మీ ఉపాధ్యాయులకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అలాగే భవిష్యతులో ఉన్నత స్థాయికి చేరుకోని మీ తోటివారికి సహకారంగా నిలవాలని ఆశిస్తున్నామని ఎస్ఎంసి చైర్మన్ బాణావత్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి బయన్నా, ఉపాధ్యాయులు అంకన్నా, బొజ్జ బయాన్న, చిన్న బయన్నా, వెంకటరమణ, మాధురి, మల్లీశ్వరి, నీలిమ, సునీత,లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.



# అమ్మలా ఆదరించి ఆకలి తీర్చే అన్నపూర్ణ మన కలెక్టర్

– పేదల మనసు గెలుచుకున్న జిల్లా కలెక్టర్ – "మీకోసం" నిర్వహణలో కలెక్టర్ వినూత్న శైలి

– అర్జీల పరిష్కారము, ప్రజలతో వ్యవహారంపై ప్రత్యేక దృష్టి – సమస్యలు విని, భరోసా ఇచ్చి, అన్నం పెట్టి పంపిస్తున్న అన్సారియా











**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమం.. మీకోసం అదే స్ఫూర్తితో జిల్లాలో దీనిని మరింత ముందుకు తీసుకువెళ్తున్నారు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా !. అర్జీల పరిష్కారంతోపాటు అర్జీదారులతో వ్యవహరించే తీరుపైనా ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు రాగిజావ, ఇతర స్నాక్స్ అందిస్తున్న అధికారులు.. ఇప్పుడు భోజనం పెట్టేలా ఏర్పాట్లు చేశారు. వ్యయప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి వస్తున్న అర్జీదారులకు సమస్య పరిష్కరిస్తామని భరోసా ఇస్తున్నారు జిల్లా కలెక్టర్. కలెక్టరేట్ ప్రాంగణంలోకి ప్రవేశించిన వారికి మీ సమస్య చెప్పండి .. అర్జీ రాస్తాం అంటూ వారిని కూర్చోబెట్టి మాట్లాడటం దగ్గర నుంచి సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు, తరువాత కలెక్టరు వద్దకు వారిని తీసుకు వెళ్లేలా ప్రత్యేక సిబ్బందిని ఇప్పటికే నియమించారు. ఇందులో భాగంగా వారి వంతు వచ్చే వరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెంట్ లో కూర్చోబెట్టి మచి నీరు, బిస్కెట్లు , రాగిజావ వంటివి అందిస్తున్నారు. అయితే సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలు ఆకలితో ఇబ్బంది పడకుండా వీటికి అదనంగా మంచి భోజనం పెట్టించాలని కలెక్టరు నిర్ణయం తీసుకున్నారు.

**భరోసాతో వీడ్కోలు..**

ప్రజలు చెప్తున్న సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టరు .. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చి పంపిస్తున్నారు. అంత మాత్రమే కాదు.. మీ కోసం కార్యక్రమం మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు కొనసాగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితులన్ని%ళి%టినీ పరిగణనలోకి తీసుకుని అర్జీదార్లకు భోజనం పెట్టేలా అన్నక్యాంటీన్ నిర్వాహకులతో చర్చించారు. ఈ క్రమంలోనే సోమవారం నుంచి అర్జీదారులకు కలెక్టరేట్ లో భోజన సదుపాయాన్ని కల్పించారు. ఏకంగా కలెక్టరు తో పాటు జాయింట్ కలెక్టరు శ్రీ. ఆర్.గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు స్వయంగా అర్జీదారులకు భోజనం వడ్డించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి సోమవారం 500 మందికి భోజన%ళి% పెట్టేలా చర్యలు చేపట్టారు. కలెక్టరు తీసుకున్న ఈ నిర్ణయంపై అర్జీదారులు హర్షం వ్యక్తం చేసారు.

**సహేతుకంగా పరిష్కరించాలి ..**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు సహేతుక, శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్థసారధి, వరకుమార్, విజయజ్యోతి, కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రానికి వచ్చేందుకు ఇబ్బందులు కలిగితే తనకు ఫోన్ చేయండి -పోలీస్ వాహనం పంపిస్తా

***పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కొమరోలు ఎస్ఐ నాగరాజు అభయం పరీక్షా కేంద్రాల వెలుపల 144 సెక్షన్ అమల్లో ఉన్నది .100 మీటర్ల లోపు ఎవరూ కూడా గుంపులుగా ఉండరాదు.***



**కొమరోలు పెన్ పవర్ మార్చి 17**

కొమరోలు లోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు దారిలో ఏవైనా అవాంతరాలు ఎదురవుతే తమకు ఫోన్ చేయాలని ,వెంటనే తాను పోలీస్ వాహనాన్ని పంపిస్తానని కొమరోలు ఎస్సై నాగరాజు విద్యార్థులకు అభయం ఇచ్చారు . ఇంటి నుంచి పరీక్ష కేంద్రానికి బయలుదేరిన విద్యార్థులకు ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు, అవంతరాలు కలిగిన వెంటనే ఆందోళన చెందకుండా తననెంబర్(91211 02190 )కు ఫోన్ చేయాలని ఆయన కోరారు. విద్యార్థులు ప్రయాణించే ద్విచక్ర వాహనం ,లేదా ఆటో లు మార్గమధ్యంలో మరమ్మతుల గురైన సందర్భంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన గురై, ఇక తాము పరీక్షకు హాజరు కాలేమేమోనని భయాందోళన చెందుతూ ఉంటారని , లాంటి వాటి కొరకు పోలీసు వాహనం అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు కాగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నదని కొమరోలు ఎస్సై నాగరాజు తెలిపారు .కొమరోలు ఏర్పాటుచేసిన మూడు పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయని ఆయన చెప్పారు .పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, అందువల్ల పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ప్రజలు గుంపులుగా సంచరించరాదని ఆయన సూచించారు. అంతేకాక 10వ తరగతి పరీక్ష లు నిర్వహించే సమయంలో కొమరోలు పట్టణంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని ఆయన కోరారు. 144 సెక్షన్ అమలు, జిరాక్స్ సెంటర్లు మూసివేత నిబంధనలు ఈనెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు అమల్లో ఉంటాయని అన్నారు .పోలీసువారి నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## డి పి ఎం ఓ గా డాక్టర్ ఎం సౌజన్య

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలములో యన్.సి.డి, ఆర్.బి.ఏ.కె. డి.పి.యమ్.ఓ, జాతీయ ఆరోగ్యమిషన్ ప్రోగ్రాం అధికారిగా పనిచేయుచున్న డాక్టర్ యమ్ సౌజన్య ప్రకాశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డి.పి.యమ్.ఓ.గా బదిలీపై వచ్చారు.డాక్టర్ యమ్ సౌజన్య డి.పి.యమ్.ఓ .ని ప్రకాశం జిల్లా పట్టణ ఆరోగ్య కేంద్రములో పనిచేయుచున్న వైద్యాధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భముగా డి.పి.యమ్.ఓ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ లక్ష్యములను సాధించాలని ప్రజలకు సేవా దృక్పదముతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్.ఆర్.హెచ్,యమ్. సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్ద గుడిపాడు గ్రామమునకు ఎన్ ఎ పి త్రాగునీరు 20 రోజుల నుండి రావట లేదని గ్రామస్తుల ఆవేదన

**దొనకొండ మార్చి 17 పెన్ పవర్**

మండలంలో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర సందర్భంగా పెద్దగుడిపాడు గ్రామం సందర్శించడం జరిగింది. ఈ గ్రామంలో ఎన్ ఏ పి మంచినీరు గత 20 రోజుల నుండి రావటం లేదని గ్రామస్తులు ఆవేదన చెందారు. వాటర్ ప్లాంట్ నీళ్లు తాగి ఒళ్ళు నొప్పులు,కాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, ఆరోగ్యం ఆరోగ్యం బాగుంటుం లేదు అని చెప్పడం జరిగింది. ఇక్కడ జి.ఎల్.ఎస్.ఆర్. ట్యాంక్ పైకప్పు కూలి ట్యాంకు లోపల పడిపోవడం జరిగింది. అందువలన ట్యాంకు ప్రక్కన సైడ్ పంపు వేయడం జరిగింది ఈ సైడ్ పంపు కి 20 రోజుల నుంచి మంచినీరు రావటం లేదు .ట్యాంకి పైకప్పు స్లాబ్ చేసి జి ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ చుట్టూరు పంపులు బిగిస్తే బాగుంటుందని. మేము పొలము పనులకు పోయి వచ్చేసరికి ఇక్కడ ఉన్న పంపునీళ్లు వస్తే పట్టుకోడానికి వీలు లేకుండా ఉన్నది. అందువల్ల ట్యాంక్ లో నీరు నింపితే పంపుల ద్వారా నీరు పట్టుకోవచ్చని చెప్పడం జరిగింది. కనుక అధికారులు స్పందించి వెంటనే జి ఎల్ ఎస్ ఆర్ ట్యాంక్ కి పైకప్పు స్లాబ్ ఏసి, పెద్ద గుడిపాడు గ్రామానికి ఎన్.ఎ.పి. త్రాగునీరు ఇవ్వవలసిందిగా పెద్ద గుడిపాడు గ్రామస్తులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల సిపిఎం పార్టీ కార్యదర్శి చిరుపల్లిఅంజయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, మేళం సంతోష్ కుమార్, పెద్ద గుడిపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుడ్లూరు మెయిన్ బజార్ అక్రమణలను తొలగించి, రోడ్డు నిర్మాణం చేపట్టాలి

## సీపీఎం డిమాండ్ - ఎంపీడీఓకు వినతిపత్రం అందజేత



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి17:**

మండల కేంద్రమైన గుడ్లూరు మెయిన్ బజార్ లో జరిగిన ఆక్రమణలను తొలగించి, రోడ్డు వెడల్పు చేసి, త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని సీపీఎం పార్టీ నాయకులు సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు ను కలసి సమస్యను వివరించి, వినతిపత్రాన్ని అందజేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మార్చి 8 నుండి 17 వరకు సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు జరిగాయి. ఈ సర్వేలో గుర్తించిన సమస్యలపై, సోమవారం గ్రీవెన్స్ సెల్ లో, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గుడ్లూరు-1 సచివాలయం కార్యదర్శి ఎన్.నరేష్ కు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సిపిఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని, పారిశుధ్య మెరుగుదల కోసం, పంచాయతీ కార్మికుల సంఖ్యను పెంచాలని, అన్ని ప్రాంతాల్లో ఉన్న చెత్తను ప్రతిరోజు తొలగించాలని, సిపిఎం వినతి పత్రంలో పేర్కొంది. గుడ్లూరు గ్రామ ప్రజలు, ప్రతిరోజు మంచినీరు తాగే విధంగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో ప్రభుత్వ మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి ఉచితంగా మంచినీరు ఇవ్వాలని, నిరుపయోగంగా ఉన్న సచివాలయం-1 బిల్డింగును, రైతు భరోసా కేంద్రాన్ని, శుభ్రం చేసి పందులు చేరకుండా చర్యలు తీసుకొని, దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సిపిఎం పేర్కొంది. గుడ్లూరు గ్రామంలో సైడ్ కాలువలు లేని కారణంగా ఒకపక్క పందుల దుర్గంధం, మరొకపక్క దోమల విలయతాండం వల్ల జ్వరాలు, చికెన్ గున్యా వల్ల కాళు చేతులు నొప్పులు, వచ్చి ఆసుపత్రులకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీని నివారణకు బ్లీచింగ్, దోమల మందులు ఫాగింగ్ చేయాలని వారు పేర్కొన్నారు. అదే విధముగా గంధర్వ గిరిజన కాలనీలో, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అన్ని ప్రాంతాల్లో వీధిలైట్లు వెలిగించాలని, గుడ్లూరులో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, సిపిఎం గుడ్లూరు శాఖ కార్యదర్శి కొట్టే వెంకయ్య, గుత్తి మల్లికార్జున, సిపిఎం నాయకులు, దామా. కృష్ణయ్య, సుంకర విజయ, కొప్పోలు నారాయణ, కొమరగిరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల నిరసన

### ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17**

పిలుపుమేరకు బాపట్ల తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలపై ప్రధానమైన డిమాండ్లు :ది. 1-7-2018,1-1-2019 నాటి డిఎ బకాయిలను చెల్లించాలని,1-7-2023 తేదీతో పి.ఆర్.సి కమిషన్ వేయాలని, మధ్యంతర భృతి మంజూరు చేయాలని, విశ్రాంత ఉద్యోగులకు అడిషనల్ క్వాంటమ్, 70 సంవత్సరముల వారికి 10 శాతం,75 సంవత్సరముల వారికి 15 శాతం,80 సంవత్సరముల వారికి20 శాతంగా పునరుద్ధరణ చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులతో ఉచిత వైద్యం అందించాలని, తాహసిల్దార్ మరియు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సోమవారము అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యద శలో నున్న మీకు మీ యొక్క డిమాండ్లు నెరవేర్చవలసినదిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించగల నని తెలిపియున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో చీరాల బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారి వై.వి నరసింహారావు, పీవీ ప్రసాద్, సుబ్బారావు, రామకృష్ణ, బాపట్ల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోడూరి ఏకాంబరీశ్వర బాబు, జనరల్ సెక్రెటరీ ఎన్. సిద్దయ్య, కోశాధికారి ఎం.వి బ్రహ్మం, ఈ నిరసన కార్యక్రమంలో చీరాల బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### పి జి ఆర్ ఎస్ "మీ కోసం"లో ప్రజల నుంచి 136 అర్జీలు స్వీకరించాం.

### జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 17**

పల్నాడు జిల్లా :ప్రజా సమస్యల పరిష్కార వేది క'లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 136 అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు,వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా సమస్యల పరి ష్కార వేదిక'లో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మండలాల్లో సర్వేలు, %ఆ%4 సర్వేను పర్యవేక్షించాలి మరియు సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలితెలిపారు.



## ఎర్రగుంట్ల గ్రామంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

### ఇరువురికి గాయాలు - ఏడు మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొమరోలు ఎస్సై

**కొమరోలు పెన్ పవర్ మార్చి 17**

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని ఎర్రగుంట్ల గ్రామంలో ఈ నెల 15 తేదీ న ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఆ ఘర్షణలో ఆ గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు ,ఆయన కోడలు అల్లూరమ్మకు గాయాలయ్యాయి కొమరోలు పోలీసులు అందించిన వివరాల మేరకు ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన కానగారి నారాయణకు అదే గ్రామానికి చెందిన మేకల వెంకటేశ్వర్లు పొలాలకు సంబంధించి 90,000 కౌలు ఇవ్వవలసి ఉన్నది. తనకు చెల్లించవలసిన డబ్బును వెంటనే చెల్లించాలని నారాయణ అనేక పర్యాయాలు వెంకటేశ్వర్లును అడుగుతూ వచ్చాడు. అయితే వెంకటేశ్వర్లు డబ్బు సర్దుబాటు కాలేదని త్వరలో చెల్లిస్తానని చెబుతూ వాయిదాలు వేస్తూ వచ్చాడు. ఈనెల 15వ తేదీన పొలంలో పనిచేస్తున్న రెండు కుటుంబాలకు చెందిన మహిళల మధ్య డబ్బు చెల్లింపు విషయంలో వాగ్వివాదం జరిగింది. ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న నారాయణ మరో ఆరు మంది తో కలిసి మేకల వెంకటేశ్వర్లు ఇంటికి వెళ్లి దాడి చేశారు. ఆ దాడిలో మేకల వెంకటేశ్వర్లుకు ,అతని కోడలు అల్లూరమ్మకు గాయాలయ్యాయి. వారిరువురిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గిద్దలూరు ప్రభుత్వ వైద్యాధికారులు ఇచ్చిన సమాచారం మేరకు గిద్దలూరు పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వెంకటేశ్వర్లు నుంచి స్టేట్మెంట్ రికార్డు చేసి కొమరోలు పోలీస్ స్టేషన్ కు సమర్పించారు .ఆ మేరకు తాము కానగారి నారాయణ మరో ఆరు మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు తెలిపారు.



## పటిష్టభద్రత మధ్య ప్రశాంతంగా పది పరీక్షలు

### - జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

జిల్లా లో పదో తరగతి పరీక్ష కేంద్రాలవద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు జరుగుతున్నాయని తెలిపారు. 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న 183 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా మరియు డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షలు కొనసాగుతున్నంత సేపు మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. పరీక్షా సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష ముగిశాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేసారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎలాంటి అవాంఛ నీ య సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతులకు లాప్ టాప్‌ల అందజేత



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ గా చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన (ఐటిఐ, ప్రొఫెషనల్ కోర్సెస్, డిగ్రీ, పి.జి, ఆపైన) విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా 23 లాప్ టాప్ లను, జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు 14 కృత్రిమ కాలులను సోమవారం గ్రీవెన్స్ హాలులో అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్. గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన పాల్గొన్నారు.

## 20న ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనను జయప్రదం చేయండి

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 17**

సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలు కార్యక్రమం లో భాగంగా ఈనెల 20వ తేదీన కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. వెలిగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు నిధులు కేటాయించి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, ట్రిబుల్ ఐటీ కాలేజీని పామూరు మండలం దుబగుంట్ల వద్ద నిర్మించాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, విద్యుత్తు ట్రూ ఆఫ్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కనిగిరి నియోజకవర్గ ఆలయాల గ్రూప్ ఇన్చార్జిగా ఈఓ గిరిరాజు నరసింహబాబు



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 17**

కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశముల మేరకు మరియు దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారము కనిగిరి గ్రూపు దేవస్థానములకు ఇన్చార్జిగా శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు నియమించారు ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ద్వారా ఇన్చార్జిగా ఉత్తర్వుల కాఫీ తీసుకున్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో అవినీతిని అరికట్టాలని కలెక్టర్ కు వినతి

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 17**

స్థానిక రెవిన్యూ కార్యాలయంలో అవినీతి, లంచగొండితనం ను అరికట్టాలని కోరుతూ ఏపీ రైతు సంఘం నాయకులు కలెక్టర్ తమీమ్ అన్సారియా కు సోమవారం వినతిపత్రం పంపించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అవినీతి లంచగొండితనం కారణంగా సకాలంలో పనులు జరగక రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. సి ఎస్ పురంకు చెందిన సంగిశెట్టి ఓబులమ్మ ముటేషన్ కోసం దరఖాస్తు చేసి నాలుగు నెలలు గడిచినా నేటికి పని జరగలేదని, వీఆర్వో కాశయ్య అడిగిన రూ 5 వేలు లంచం ఇచ్చుకోలేక పోవడం తో పని చేయలేదని తెలిపారు. అలాగే నల్లమడుగుల గ్రామానికి చెందిన గుడిగుంట్ల ఏసుదాసు ముటేషన్ కోసం దరఖాస్తు చేసి ఆరు నెలలు గడిచినా నేటికీ పరిష్కారం కాలేదన్నారు. ముండ్లపాడు గ్రామానికి చెందిన మాదాల వెంకట కొండయ్య చిన్న సన్న కారు రైతు సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసి రెండు నెలలు గడిచినా వీఆర్వో మాల్యాద్రి పట్టించుకోవడంలేదన్నారు. ముండ్లపాడు కు చెందిన నోసిన ఓబుల్ నారాయయణ సర్వే కోసం దరఖాస్తు చేసి నాలుగు నెలలు గడచినా పరిష్కరించలేదని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇవి ఉదాహరణకు మాత్రమేనని, ఇంకా అనేకమంది రైతులకు సకాలంలో పనులు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ సమస్యలపై ఈనెల 6న తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించామని, పదో తేదీన కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి ఆర్డీవో కు అర్జీ సమర్పించామని ఆ వినతిపత్రంలో తెలియజేశారు. వెంటనే తమరు స్పందించి రెవెన్యూ కార్యాలయంలో అవినీతిని అరికట్టి రైతులకు మేలు చేకూర్చాలని రైతు సంఘం నాయకులు ఆ వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు.

# ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రిన్సిపాల్ స్వాతి



**కందుకూరు పెన్ పవర్ మార్చ్ 17**

కేజీబీవీ కందుకూరు జూనియర్ కళాశాల లో ఇంటర్ మీడియేట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతున్నవి అని ప్రిన్సిపాల్ స్వాతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీసీ గ్రూప్ 40 సీట్లు ఖాళీగా వున్నవి. ద్వితీయ సంవత్సరం 12 సీట్లు ఖాళీ వున్నవి. చేరదలసిన వాళ్ళు 9666092091 ఈ నెంబర్ కి కాల్ చేయగలరు , లేదా కాలేజీ దగ్గరకు వచ్చి సంప్రదించగలరు అని కోరారు.

# కందుకూరు తహశీల్దార్‌గా లావణ్య బాధ్యతలు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 17**

మండల తహశీల్దార్ గా వి. లావణ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు ఈమె ఉలవపాడు మండల తహశీల్దార్ గా విధి నిర్వహణ చేశారు. కందుకూరు తహశీల్దార్ గా పనిచేసిన ఇక్బాల్ ను సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోగా బదిలీ చేస్తూ ఆ స్థానంలో లావణ్యను నియమిస్తూ కొద్దిరోజుల క్రితం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో లావణ్య సోమవారం బాధ్యతలు చేపట్టారు.

# ఒంగోలు రూరల్ మండలానికి తహాశీల్ దార్‌ను నియమించాలి

**- కాగితాలకే పరిమితమైన రూరల్ మండలం ఏర్పాటు**

**- జీవో వచ్చి రెండు సంవత్సరాలైనా బోర్డు కే పరిమితమైన రూరల్ మండలం**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు ఒంగోలు పట్టణాన్ని రెండు మండలాలుగా విభజించినది. అర్బన్, రూరల్ మండలాలుగా నామకరణం చేసి ఫిబ్రవరి 2023 లో జీవో ఆర్టీ నెంబర్ 209 విడుదల చేశారు. రెండు సంవత్సరాలు గడిచిన రూరల్ మండలానికి సిబ్బంది గాని తహసీల్దార్ గాని నియమించలేదు. ఒకే తహసీల్దారు ఇప్పటివరకు రెండు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. పలు సమస్యల పరిష్కారానికి వచ్చే ప్రజలకు తహసిల్దార్ వారి కార్యాలయంలో రూరల్ మండలం అని ఉత్త బోర్డు మాత్రమే దర్శనమిస్తుంది. విభజనలో భాగంగా ఒంగోలు అర్బన్ మండలానికి 11 రెవిన్యూ గ్రామాలు రూరల్ మండలానికి 8 రెవిన్యూ గ్రామాలు కేటాయిస్తూ జీవో జారీ చేశారు. కానీ ప్రస్తుతం ఒకే తహసీల్దారు 19 రెవెన్యూ గ్రామాల ప్రజల సమస్యలను చూడడం వల్ల పనిభారం ఎక్కువయ్యి సకాలంలో అర్జీలు పరిష్కారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం గురించి రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు గాని రీసర్వే సమస్యలు గానీ ఒకే తహసీల్దారు పరిష్కరించడం లో జాప్యం జరుగుతుందని ప్రజలు ఆఫీస్ చుట్టూ ప్రతిరోజు ఎక్కువ సంఖ్యలో వచ్చి తమ బాధలని విన్నవించుకొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి రూరల్ మండలం తహసీల్దార్ సిబ్బందిని నియమించి రూరల్ మండలం ప్రారంభించి ప్రజలకు అందుబాటులో తేవాలని ప్రజలు కోరుతున్నారు.


# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలి





**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 1**

వైకాపా పార్టీ గెలుపే లక్ష్యంగా వైసీపీ పార్టీ శ్రేణులు పనిచేయాలని ఇంచార్జీ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీలకు సంబంధించి ఏర్పాటు చేసిన నాయకులు, కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా మండల నాయకులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు,మన జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివన్న నేతృత్వలో,మన పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రీజనల్ కో-ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు , సలహాలతో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు,చింతల చెరువు సత్యనారాయణ రెడ్డి మరియు అన్ని మండలాల పార్టీ నాయకులు, పెద్దల సూచనలు,సలహాలతో కనిగిరి నియోజకవర్గం ఇంచార్జిగా అందరిని కలుపుకొని జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకొనే వరకూ అలుపెరుగకుండా అందరి సహకారంతో కృషి చేస్తానని సభా ముఖంగా తెలియజేశారు పిసీపల్లి మండలంకు సంబందించి రాష్ట్ర, జిల్లా మండల, గ్రామ స్థాయి వరకూ దాదాపు 400 మందికి పార్టీ పరంగా పదవులు నియమించడం జరుగుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షులు గా గోపవరపు బొర్రారెడ్డి,



మండల ఉపాధ్యక్షులు గా పోలు జయరామి రెడ్డి,యేరవ నరసింహ చౌదరి ని నియమించినట్లు ఇంచార్జి దద్దాల ప్రకటన చేశారు. మిగిలిన కమిటీ సభ్యులను రెండు రోజుల్లో పూర్తి చేయునట్లు తెలిపారు. జగనన్న నాయకత్వంలో సంక్షేమం పథకాలు మరియు మెడికల్ కాలేజీలు, పోర్టులు,ఫిషింగ్ హార్బర్లు, కృష్ణలంక రీటైనింగ్ వాల్ లాంటి వాటితో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చెయ్యలేక కూటమి ప్రభుత్వం డైవర్ట్ పాలిటిక్స్ చేస్తుందని,ప్రశ్నించిన కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యుల మీద అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారని కూటమి ప్రభుత్వం పై దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. అనంతరం పార్టీ అధ్యక్షుడు గోపవరపు బొర్రారెడ్డి మాట్లాడుతూ మండల అధ్యక్షులు గా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డి కి మరియు బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కారుమూరి నాగేశ్వరావు, ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ కి మండల నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మండలం లో అందరిని కలుపుకొని పోతూ సమానంగా కమిటీలలో నియమిస్తామని మండలంలో పార్టీ ఎదుగుదలకు పనిచేస్తాని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమలో మండల అధ్యక్షులు జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ,ఓకే రెడ్డి,మేకల మాల్యాద్రి, భూమిరెడ్డి కొండారెడ్డి,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలు రెడ్డి, ఆవుల భాస్కర్ రెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి, గోడి నారాయణ రెడ్డి,పాపబత్తిన నాగేశ్వరావు,మైలా రమణమ్మ,గుంటగాని భాస్కర్,పరిమి వెంకట్రావు, తాళ్ళూరి మరియమ్మ,మోతుకూరి నరేంద్ర, నల్లగంగుల శ్రీను, శీలం సుదర్శన్,ఉండెల వెంగళరెడ్డి, నరాల కొండారెడ్డి,చీమల బ్రహ్మ రెడ్డి,రోశిరెడ్డి,లింగాలదిన్నే నరసింహరెడ్డి, మహాలక్ష్మయ్య, భోగాల బాలనరసింహరెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు కేశవ,మరియు మొదలైన నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులారా !! విజయ దరహాసంతో తిరిగి రండి..

***అల్లినగరం హై స్కూల్ లోని టెన్త్ విద్యార్థులను ఆశీర్వదించి ఆల్ ది బెస్ట్ చెప్పి పంపిన సర్పంచ్ బంగారు రత్నాలు.***

***విద్యార్థులకు పరీక్ష సామాగ్రి స్వీట్స్ పంపిణీ చేసి పరీక్షా కేంద్రాలకు పంపించిన సర్పంచ్ బంగారు రత్నాలు, హెడ్మాస్టర్ గురుస్వామి.***

***అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రత్యక్ష సాధించి పెట్టాలని ఆకాంక్ష.***

***తెలుగు ప్రశ్నాపత్రం పేపరు సంతృప్తికరంగా రాశామంటూ ఉపాధ్యాయులతో ఆనందం పంచుకున్న ఉపాధ్యాయులు.***

***గత ఏడాది సాధించిన ఫలితాలను అధిగమించాలంటూ ఆశీర్వదించిన హెడ్మాస్టర్ గురుస్వామి.***

**కొమరోలు పెన్ పవర్ మార్చి 17**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సంతృప్తికరంగా రాసి విజయదరహాసంతో తిరిగి రావాలని అల్లినగరం లోని మునగనూరు వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు ఆశీర్వదించి ఆల్ ది బెస్ట్ చెప్పి పరీక్షలకు పంపించారు. ఆ పాఠశాలలోని టెన్త్ విద్యార్థులు కొమరోలు లోని పదో తరగతి పరీక్షా కేంద్రాలకు వెళ్లే ముందు పాఠశాలకు వెళ్లి ప్రధానోపాధ్యాయులు గురుస్వామి, ఉపాధ్యాయులతో ఆశీర్వాదాలు పొందారు. ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ గ్రామ సర్పంచ్ బంగారు రత్నాలు విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని, స్వీట్లు అందించి ఆశీర్వదించారు .విద్యార్థులందరూ అన్ని పరీక్షలను సంతృప్తికరంగా వ్రాసి విజయ దరహాసంతో తిరిగి కోరారు. విద్యార్థులందరూ మంచి మార్పులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టాలని ఆమె ఆకాంక్షించారు..పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు తో కలిసి పాఠశాల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి ,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎనలేని కృషి చేస్తున్నారని ,వారి కృషికి ఫలితంగా విద్యార్థులు కూడా కృషి పట్టుదలతో పరీక్షలు రాసి పాఠశాల గొప్ప పేరు ప్రఖ్యాతులను పెంపొందించాలని ఆమె కోరారు. పాఠశాల హెడ్మాస్టర్ దాసరి గురుస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం జరిగిన పబ్లిక్ పరీక్షలలో టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి 63 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రను తిరగరాసారని ,అంతేగాక క్రీడల పోటీలలో, కాంపిటీషన్ పోటీలలో, టాలెంట్ టెస్ట్ పోటీలలో ,సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలలో రాణిస్తూ మండల ,జిల్లా స్థాయి ర్యాంకులు సాధించడం తమకు గర్వకారణంగా ఉన్నదని అన్నారు .ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు ,బోధనేర సిబ్బంది విద్యార్థులను ఆశీర్వదించి ఆల్ ది బెస్ట్ చెప్పి పరీక్షలకు పంపించారు. సోమవారం తెలుగు పరీక్ష రాస్తున్నందువల్ల ఆ పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని కొత్తపల్లి సుజాత విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చి ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎన్వి నారాయణ కోటేశ్వరరావు సుజాత చంద్రమోహన్ శివరాం ప్రకాశరావు గురువయ్య బోధనేతర సిబ్బంది ఫకీరయ్య వీరారెడ్డి అశ్వినీ దేవి తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నిర్వహించిన తెలుగు పేపర్ పరీక్ష ను సంతృప్తికరంగా వ్రాసి పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు తమ ఆనందాన్ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పంచుకున్నారు.




# ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్**





**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 17**

ప్రజా ఫిర్యాదు లకు ప్రముఖ్య తనిచ్చి సకాలంలో పరిష్కారించా లని జిల్లా ఏ ఎస్పీ ఏ. ఆర్. దామోదర్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ ల సంబంధిత అధికారులతో తక్షణమే ఫోన్ కాల్ ద్వారా మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై కూడా నివేదిక ఇవ్వవలసిందిగా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా భూ వివాదాలు, జాబ్ ఫ్రాడ్, కుంటుంబ సమస్యలు, చీటింగ్ మరియు ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, మహిళ పియస్ సీఐ సుధాకర్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన, మధుసూదనరావు, కమలాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# 6,7,8, తరగతులను తొలగించే ప్రభుత్వ ఆలోచన విరమించుకోవాలి

## జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విద్యార్థి తల్లిదండ్రుల ఆందోళన






**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు. మార్చి 17**

నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని వెంగళ నగర్ 22వ వార్డు ఇందిరానగర్ లో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 6,7,8, తరగతులను తొలగించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ కావలి పట్టణంలోని 22వ వార్డు ఇందిరా నగర్ లో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురపాలక ప్రాథమిక ఉన్నత పాఠశాల గత 50 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ పాఠశాలను డిగ్రేట్ చేయడం సరికాదని తక్షణమే హై స్కూల్ గా అప్ గ్రేట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో సుమారు 350 మంది పేద, మధ్యతరగతి విద్యార్థిని,విద్యార్థులు చదువుకుంటున్నారని ఈ పాఠశాలలో ఉన్న 6, 7, 8 తరగతులను తొలగించాలన్న ప్రభుత్వ నిర్ణయం సరికాదు అన్నారు. ఈ పాఠశాల మా ఇళ్ల మధ్యనే ఉండడంతో మేము ధైర్యంగా మా పిల్లలను పాఠశాలకు పంపించి మేము పనులకు వెళుతుంటామని అన్నారు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో మా పిల్లలు చదువుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ పాఠశాలలో 6, 7, 8 , తరగతులలో చదివే మా పిల్లలను మార్చడం మాకు ఇష్టం లేదని ముఖ్యంగా ఆడపిల్లలను వేరే పాఠశాలకు పంపించి మేము ధైర్యంగా పనులకు వెళ్లలేమని అన్నారు. కావున మా మీద దయ ఉంచి మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మా పిల్లలు చదువుకోవడానికి అన్ని విధాలుగా అణువుగా ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పురపాలక సంఘం ప్రాథమిక ఉన్నత పాఠశాలను హైస్కూల్ గా అప్ గ్రేట్ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# బీపీటీ ధాన్యానికి కనీస మద్దతు ధర దక్కేలా చూడాలి

### అసెంబ్లీలో ప్రభుత్వానికి విన్నవించిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, నెల్లూరు, మార్చి 17:**

మా నెల్లూరులో వ్యవసాయ సీజన్ భిన్నంగా ఉంటుంది. ప్రస్తుతం మొదటి పంట చేతికొచ్చి వరికోతలు జరుగుతున్నాయి . ప్రధానంగా రైతులు బీపీటీ, కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ రకాలను సాగుచేశారు, కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ సాగు చేసిన రైతులకు పెద్దగా ఇబ్బందులు లేవు...బీపీటీ పండించిన రైతులకు మాత్రం కనీస మద్దతు ధర లభించడం లేదు, కనీస మద్దతు ధర పుట్టికి రూ.19700 ఉండగా బీపీటీ ధాన్యాన్ని రూ.16 వేలు, 17 వేలకే అమ్ముకోవాల్సివస్తోంది, రైతులు పుట్టికి రూ.2 వేలు నుంచి 3 వేలు నష్టపోతున్నారు..ఒక్కో ఎకరాకు రూ.12 వేలు వరకు నష్టం వస్తోంది, ఇటీవల సివిల్ సప్లయిూస్ మినిస్టర్ నాదెండ్ల మనోహర్ జిల్లా ఎమ్మెల్యేలతో టెలి కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బీపీటీ రకం పంటను సుమారు 1..50 లక్షల ఎకరాల్లో సాగుచేసివున్నారు. 2018లో నెల్లూరు జిల్లాలో సాగుచేసిన బీపీటీ రకం ధాన్యంలో విరుగుళు సమస్య వస్తే రాత్రి 11 గంటలకు కలిసి సీఎం చంద్రబాబు నాయుడు దగ్గర కూర్చుకుని క్వింటాలుకు రూ.200 బోనస్ రైతులకు ఇప్పించాం.



ఇప్పుడు రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయూస్ శాఖ మంత్రులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

### సచివాలయం అడ్మిన్ కి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు



**కావలి రూరల్ – పెన్ పవర్ మార్చి 17**

సిపిఐఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర తొమ్మిదవ రోజు 19, 22 వ వార్డు లలో అక్కడ ప్రజల నుండి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ప్రజలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు అనంతరం సచివాలయం అడ్మిన్ లక్ష్మణ రావు కి ప్రజా సమస్యలపై అర్జీనివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ప్రజా చైతన్య యాత్ర ద్వారా ప్రజలు అనేక సమస్యలు సిపిఎం నాయకులకు తెలిపారని అన్నారు. కరెంటు బిల్లులు సగానికి సగం పైన వచ్చాయని ఇంటి బిల్లులు ఎక్కువ వచ్చాయని నీటి బిల్లులు మూడు నాలుగు సంవత్సరాలకి ఒకేసారి 1000 నుంచి 5 వేల వరకు కట్టాలని చెబుతున్నారని ఈ బిల్లులు ప్రజలు కట్టాలంటే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. ప్రజలపై భారాలు మోపే విధానాలను ప్రభుత్వం మానుకోవాలని అర్హులైన వారు రేషన్ కార్డులు పెన్షన్లు ఇళ్ల స్థలాల కొరకు ఇంకా ఎదురు చూస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాలగా ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వలేదని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించి ఇంకా కరెంటు బిల్లులు ఎక్కువ ప్రజల నుండి వసూలు చేయాలనే ప్రభుత్వం చూస్తున్నదని ఎన్నికల అప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చిందని పెరిగిన కరెంటు చార్జీలు ఇంటి పన్నులు నీటి పన్నులను తగ్గించాలని అర్హులైన పేదలకు పెన్షన్లు ఇంటి స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించే విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని ప్రజా సమస్యల పై ప్రభుత్వం దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, బి కిష్టయ్య, జి.మధుసూదన్ రావు, కె.చెన్నయ్య, పి.శ్రీను, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కోరిడ్ సమస్త ఆధ్వర్యంలో టీచర్స్ మరియు వాలెంటర్లకు ట్రైనింగ్

**కావలి పెన్ పవర్– మార్చి 17**

కావలి పట్టణం లోని బాపూజీ నగర్ లో సోమవారం కోరిడ్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ జైపాల్ రావెల అధ్యక్షతన రూరల్ ఫ్రీ స్టడీస్ సెంటర్లో పనిచేస్తున్న టీచర్స్ మరియు వాలెంటర్లు సులభ పద్ధతిలో విద్యార్థులకు విద్యను ఎలా బోధించాలో నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులచే ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొరిడ్ సంస్థ సూపర్వైజర్ టి సునీల్ రాజ్ ,కోరీడ్ సిబ్బంది పాల్గొన్నారు.




# జాతీయ కామదేను ప్రాజెక్టు అభివృద్ధి పై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

### సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చం నాయుడు.

### నిపుణుల పర్యవేక్షణ కమిటీ బృందం అధ్యయనం చేసి, తదుపరి అభివృద్ధిపై ప్రణాళిక చేస్తామన్న మంత్రి

**ఉదయగిరి పెన్ పవర్ -మార్చి 17**

ఉదయగిరి నియోజకవర్గం కొండాపురం మండలం చింతల దేవి పంచాయతీలో ఏర్పాటు చేసి ఉన్న జాతీయ కామదేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధిపై ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అసెంబ్లీలో తమ గళం వినిపించారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన జాతీయ కామదేను ప్రాజెక్టు అభివృద్ధికి ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహకారంతో 2015లో జాతీయ కామధేను ప్రాజెక్టుగా రూపాంతరం చెంది అంచలంచెలుగా అభివృద్ధి చెందుతున్న క్రమంలో వైసీపీ ప్రభుత్వం కొలువు తీరడం, ఆ తర్వాత దానిని పట్టించుకునే నాధుడే లేక మరుగున పడిందన్నారు. ముఖ్యంగా త్రాగునీటి కొరత ఉందని ఈ సమస్య తీరేందుకు 2.5 కోట్లతో అందుబాటులో ఉన్న రాళ్లపాడు ప్రాజెక్టు నుండి నీటిని సరఫరా చేసుకోవచ్చన్నారు. 2500 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ బ్రీడింగ్ సెంటర్లో



పశువైద్య కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రి కె అచ్చం నాయుడు సమాధానం చెబుతూ రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు పశువైద్య కళాశాలలు ఉన్నాయని, ఇంకొక కళాశాల ఏర్పాటు చేసేందుకు వీలు లేదన్నారు. జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ ను అభివృద్ధి చేసుకునేందుకు అక్కడ సౌకర్యాలు కల్పించేందుకు నిపుణుల పర్యవేక్షణ కమిటీ బృందం ఆ ప్రాంతంలో తిరిగి అధ్యయనం చేసిన తర్వాత నివేదిక ప్రకారం అంచనాలు వేసి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా నిపుణుల బృందం పరిశీలన అనంతరం నేను కూడా అక్కడ పరిశీలించి త్రాగునీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. దేశంలో రెండు కామదేను ప్రాజెక్టులు ఉండగా ఒకటి ఆంధ్రప్రదేశ్ లోని చింతల దేవి వద్ద ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం కామదేను ప్రాజెక్టు వద్ద పరిశీలించి సమస్యలు తెలుసుకుని తమ వాణి ద్వారా బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధిపై పడుతున్న తపనను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలే కాకుండా నియోజకవర్గం ప్రజలు సీనియర్ సిటిజెన్లు మేధావులు, సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ విజయవంతంతో సంబరాలు

### జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య.




**కావలి పెన్ పవర్ – మర్చి 17**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కావడంతో కావలి అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు ,జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు వీర మహిళలు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.సోమవారం కావలి పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం కావడం పట్ల జనసేన శ్రేణులు, అభిమానులు మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.టిట్కో ఛైర్మన్ అజయ్ కుమార్ సహకారంతో బూత్ స్థాయి నుండి కార్యకర్తలతో కలిసి పనిచేసి జనసేన పార్టీని బలోపేతం చేస్తామని జనసైనికులకు పిలుపునిచ్చారు. జనసేన పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవానికి కావలి నుంచి బయలుదేరిన ప్రతి బస్సుకూ అన్ని సౌకర్యాలూ కల్పించారని, తిరుగు ప్రయాణంలోనూ అన్ని వసతులూ సమకూర్చారని వేములపాటి అజయ్ కుమార్‌కు జనసైనికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీని ఆదరించిన ప్రజలకు, సభను విజయవంతం చేసినవారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఉత్తర, దక్షిణం దేశం ను రెండుగా విడగొట్టాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని వారి ఆటలు సాగనీయమని పవన్ కళ్యాణ్ చెప్పడంతో ఆ విషయాన్నికి కావలి జనసేన పూర్తి మద్దతు తెలుపుతుందని స్పష్టం చేశారు.దేశ ప్రధాని కూడా పవన్ కళ్యాణ్ ఒక వ్యక్తి,శక్తి అని సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులకు నేడు ఆవిర్భావ సభతో పవన్ కళ్యాణ్ ఏంటో నిరూపించుకున్నారని తెలిపారు.పవన్ కళ్యాణ్ బూస్టుతో కావలిలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ సమ్మి, పి.వి. రమణయ్య, ఎం. శ్రీనివాసులు, షేక్ జానీ, జిలానీ, కొండయ్య, టి. వెంకటేశ్వర్లు, పి. వెంకటేశ్వర్లు, నాని, జ్యోతి, భావని భాస్కర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# మన బిడ్డల ఆదాయం మనకే దక్కాలి

### ప్రతి జిల్లాలో సాఫ్ట్ వేర్ కంపెనీ ఏర్పాటు చేయాలి

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం కావాలి

**కావలి పెన్ పవర్ -మార్చి 17**



కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో మరోసారి ప్రజల పక్షాన గళం వినిపించారు. స్వచ్ఛఆంధ్ర 2047 పై సోమవారం అసెంబ్లీలో జరిగిన చర్చలో ఎమ్మెల్యే మాట్లాడటమే కాకుండా ప్రభుత్వానికి కొన్ని సూచనలు కూడా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర అనేది చంద్రబాబు నాయుడు గారి కల అని, ఆయన ఆధ్వర్యంలో 2047 లోపే మన రాష్ట్రం వికసిత మరియు స్వర్ణాంధ్రప్రదేశ్ గా, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా రూపుదిద్దుకోవడం ఖాయమని అన్నారు. ఆశతో ఉన్న వారికి అధికారం ఇస్తే జగన్మోహన్ రెడ్డి లాగా దోచుకుంటారని, అదే ఆశయంతో ఉన్నవారికి అధికారం అప్పగిస్తే చంద్రబాబు నాయుడు లాగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారని వ్యాఖ్యానించారు. ఎదుటివాళ్లు వేసిన దారులలో నడవడం కాకుండా, కొత్తదారులు సృష్టించి ప్రజలను అటువైపు నడిపించడమే చంద్రబాబు నాయుడుకు ఉన్న గొప్ప నాయకత్వ లక్షణం అని కృష్ణారెడ్డి చెప్పారు. ప్రభుత్వానికి మొదటి సూచన చేస్తూ... తల్లి గర్భంలో బిడ్డ ఏర్పడినప్పటి నుంచి అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, ఫీజు రియంబర్స్మెంట్, ఇతర మౌలిక వసతుల కోసం ఒక్కొక్కరిపై ప్రభుత్వం రెండు కోట్ల వరకు ఖర్చు చేస్తుందని చెప్పారు. ఇక్కడ వనరులు సరిగా లేక, ఇతర రాష్ట్రాలకు వెళ్లి మన బిడ్డలు ఉద్యోగాలు చేస్తున్నారని, వారి వల్ల పన్నుల రూపంలో ఆయా రాష్ట్రాల ఆదాయం పెరుగుతోందని అన్నారు. ఇంకా గత ఐదు ఏళ్లలో వైసిపి ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించలేదన్నారు. ప్రతి జిల్లాలో సాఫ్ట్వేర్ కంపెనీ ఏర్పాటు చేసినట్లయితే, మన బిడ్డల ఆదాయం మన రాష్ట్రానికి దక్కుతుందని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని క్రిష్ణారెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందకపోవడం పైనా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడారు.ఆస్తులు ఎక్కువగా ఉన్నవారికి కూడా సంక్షేమ పథకాలు దక్కుతున్నాయని, ఆ కారణంగా నిజమైన పేదలకు సంక్షేమ ఫలాలు అందడం లేదని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వ్యక్తి పూర్తి వివరాలను ఆధార్ తో అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విన్నవించారు. పుట్టిన తేదీ దగ్గర నుంచి స్కూల్ అడ్మిషన్, మ్యారేజ్ సర్టిఫికేట్, ఆస్తులు,ఇతర రిజిస్ట్రేషన్లు, తదితర వివరాలన్నీ సింగిల్ విండో సిస్టం ద్వారా ఒకే గొడుగు కిందకు తెచ్చి ఆధార్ తో అనుసంధానిస్తే ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## రోడ్ల ప్రక్కన ఎక్కడ పడితే అక్కడ చెత్తను పడవేయరాదని ఎంపీడీవో శ్రీనివాసరావు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17**

పేరలి పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి రోడ్డు ప్రక్కన డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న దిబ్బలను జెసిబి ద్వారా తీయించారు. కర్లపాలెం మండలంలోని పేరలి గ్రామ ప్రజలు చెత్తను తీసుకెళ్లడానికి వాహనాలు వస్తాయి కాబట్టి రోడ్ల ప్రక్కన ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలను వేయరాదని అన్నారు. ఆయన వెంట ఈఓపిఆర్డి ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.శ్రీనివాసరావు పంచాయతీ సర్పంచ్ ఆదాం పాల్గొన్నారు.

### సిగరెట్ ప్రియులకు సంతృప్తి ..సంతోషం, ప్రభుత్వాలకు ఆదాయాన్ని అందించే

# పొగాకు రైతులకు మాత్రం కన్నీళ్లా

**- 2023-24లో వర్జీనియా, బర్లీ పొగాకు ఎగుమతులు దాదాపు 12,006 కోట్లకు పైగా జరిగాయి : ప్రత్తిపాటి.**

**- 2022-23లో బర్లీ పొగాకుపై కేంద్రప్రభుత్వానికి వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ. 72,788 కోట్లు. : పుల్లారావు**

**- గుంటూరులో పొగాకు బోర్డు ఉన్నా, రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు : పుల్లారావు**

**- పొగాకు ఆదాయంతో వృద్ధి చెందుతున్న టుబాకో కంపెనీలు రైతుల ఆశలతో ఆటలాడుతున్నాయి : పుల్లారావు.**



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 17:**

ప్రభుత్వాలకు విదేశీ మారక ద్రవ్యాన్ని అర్జించి పెట్టే బర్లీ పొగాకు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని, వారికి అండగా నిలిచి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో బర్లీ రైతుల సమస్యల్ని ఆయన సభద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సభలో ఆయన మాట్లాడిన వివరాలు క్లుప్తంగా " బర్లీ పొగాకు రైతుల ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తక్షణమే దృష్టి పెట్టాలని కోరుతున్నాను. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ప్రధాన వాణిజ్యపంటగా సాగవుతున్న బర్లీ పొగాకుకు సరైన ధరలేక ఈ సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత సంవత్సరం అడుగు ఆకు క్వింటాలు రూ.10,000 లకు కొంటే, ఈ ఏడాది రూ.4, 5 వేలకు మించి ధర లేదు. కంపెనీలు బాండు ఇచ్చినా పొగాకు కొనుగోళ్లు మందంగానే ఉన్నాయి. ఎకరాకు రూ.30 నుంచి రూ.40వేల వరకు ముందస్తు కౌళ్లు చెల్లించి బర్లీ పొగాకు వేసిన రైతుల పరిస్థితి మరీ దారుణంగాతయారైంది. అప్పులపాలైన వారి వేదనను ప్రభుత్వం ఆలకించి వారికి తగిన న్యాయం చేయాలి. 2023-24లో పొగాకు ఎగుమతులపై కేంద్రానికి వచ్చిన ఆదాయం రూ.12,006 కోట్లు.. 2022-23లో వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ.72,788 కోట్లు. వర్జీనియా, బర్లీ పొగాకు ఎగుమతులు 2023-24లో దాదాపు 12,006 కోట్లకు పైగా జరిగాయి. బర్లీ పొగాకు వినియోగం విదేశాల్లో ప్రముఖ సిగరెట్ల తయారీలో వినియోగిస్తా రు. క్యాన్సర్ ప్రభావం అధికమని. పొగాకును నిషేధించాలని గతంలో కొన్ని వాదనలు వచ్చినప్పటికీ ఆ దిశగా అక్కడి ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదు. బర్లీ పొగాకుపై 2022-23 లో కేంద్రప్రభుత్వానికి పొగాకు అమ్మకాల రూపంలో వచ్చిన ఎక్సైజ్ ఆదాయం రూ. 72,788 కోట్లు. స్థూలఃపన్ను ఆదాయంలో పొగాకు ఉత్పత్తులనుండి 2016-17 లో, 1.27 శాతం వసూలు చేయగా 2023-24 లో 2.2 శాతం వసూలు చేశారు. ప్రభుత్వానికి పన్నుల రూపేణ ఆదాయంతో పాటు ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్న విషయాన్ని గమనించాలి. పొగాకు బోర్డు గుంటూరులో ఉన్నప్పటికీ రైతులకు ఎలాంటి ఉపయోగం లేదు. బ్యారన్ పొగాకు, బర్లీ పొగాకు, వర్జీనియా పొగాకు సాగుకు పరిమితంగా నే అనుమతులు ఇస్తున్నారు కానీ ధరలు స్థిరంగా కొనసాగేలా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సమస్య చాలా తీవ్రమైనది కాబట్టి కూటమిప్రభుత్వం తక్షణమే పొగాకు రైతులతో మాట్లాడి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పొగాకు రైతుల ఆశతో టుబాబకో కంపెనీలు ఆటలాడుకుంటున్నాయి. కంపెనీలు బాగుపడుతున్నాయి... వాటి అనుబంధ హోటల్, టూరిజం వ్యాపారాలు బ్రహ్మాండంగా ఉంటున్నాయి. కానీ అసలు వ్యవస్థలకు మూలస్తంభాలైన రైతులకు మాత్రం సంతోషం ఉండటం లేదు" ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బర్లీ పొగాకు పండించే రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోవడం, గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవడం బాధాకరం. బర్లీ పొగాకును ఎక్కువగా అమెరికా, బ్రిటన్ దేశాల్లో సిగరెట్ల తయారీలో వినియోగిస్తారు. మనదేశం నుండి విదేశాలకు ఎగుమతి అయి, కేంద్రప్రభుత్వానికి విదేశీ మాదకద్రవ్యాన్ని అర్జించి పెట్టే రైతుఉత్పత్తుల్లో బర్లీ పొగాకు తొలివరసలో ఉంది. బర్లీ పొగాకుకు సహజ సిద్ధంగా ఉండే ఘాటైన వాసన వల్లనే దానికి విదేశాల్లో ఎక్కువ గిరాకీ ఉంది. ప్రభుత్వానికి పన్ను ఆదాయంతో పాటుగా ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నందువలన పొగాకు పంటను నిషేధించటం లేదు. పొగాకు పండిస్తున్న రైతుల ఆశతో టుబాకో కంపెనీలు, ప్రభుత్వాలు ఆటలాడటం మిక్కిలి విచారకరం. " అని ప్రత్తిపాటి సభాముఖంగా రైతుల ఆవేదనను తెలియచేశారు.

## షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ మరియు జీవనోపాధి మెరుగుదల కొరకు విజయవంతంగా జరిగిన మూడవ సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17:**


ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు - షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో సోమవారం నాడు మూడవ సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ ఇ గౌతమి ప్రధాన పరిశోధకురాలు మరియు సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్ %ఇ% శ్రీమతి కె సౌజన్య సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ ఇ గౌతమి మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో గ్రామ ప్రజలకు సహజ సబ్బుల తయారీ శిక్షణను ఇస్తారని, శిక్షణ అనంతరం స్వయంగా సబ్బులను తయారు చేయొచ్చునని తెలిపారు. కృత్రిమంగా చేసిన సబ్బులు వాడకుండా సహజంగా సబ్బుల తయారీ చేసుకుని చర్మవ్యాధులు రాకుండా చూసుకోవచ్చునని, గృహిణులకు ఒక యూనిట్ పెట్టడానికి చదువు గాని లేదా ఆర్థిక స్థోమత గాని అవసరం లేదు అని బ్లిస్ బ్లూమ్ హెర్బల్స్ లక్ష్మి సోము తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 116 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి మరియు జీవనోపాధి మెరుగుదల కొరకు జరిగిన మూడవ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఈతేరు గ్రామ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావనతో వ్యవహరించాలి

### నిర్దేశించిన గడువులోపు సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించాలి.

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 17:**

ఫిర్యాదుదారులు పట్ల సహృదయ భావంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులకు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం మరియు గ్రామానికి చెందిన 60 సంవత్సరాల వయస్సు కలిగిన మాజేటి శంకర్ కుమార్ అను వ్యక్తి కాలికి గాయమై నడవడానికి ఇబ్బంది పడుతు తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చినాడు. సిబ్బంది ద్వారా విషయం తెలుసుకున్న ఎస్పీ స్వయంగా అతడి వద్దకే వెళ్ళి అతడి సమస్యను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎంతో భాదతో వారి సమస్యల పరిస్కారం కోసం పోలీస్ కార్యాలయాలకు వస్తుంటారని, వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించి సహృదయ భావంతో మాట్లాడి వారి సమస్యలను విని వాటిని పరిష్కారం చేస్తామనే భరోసా వారికి కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు, ఇతర సమస్యలతో 54 మంది అర్జీ దారులు తమ సమస్యలు స్వయంగా విన్నవించుకున్నారని, వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు








**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి17**

బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద చంద్రపాటి సత్యనారాయణ - రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు చంద్రపాటి వెంకట రామమోహన్ (రాంబాబు) ఉదయలక్ష్మి ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూర్లె రామసుబ్బాజిట్టా శ్రీనివాసరావు,ఆర్.టి.సి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్తమాసు సత్యనారాయణ,వక్కల గడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ద్వారాలు తెరిచే ఉన్నాయ్...



**విజయవాడ, మార్చి 17, పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగుతుంది.. గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.. ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది తూ.గో నేత ఒకరిని... అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన
ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి
తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.

# యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్టేనా

**కాకినాడ, మార్చి 17, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుల్లో ఒకరు యనమల రామకృష్ణుడు.. తెలుగుదేశం ఆవిర్భావం నాటి నుంచి చట్టసభల్లో ఏదో ఒక పదవిలో కొనసాగుతూ వచ్చిన యనమలకు ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో ఏ పోస్టు లేకుండా పోయింది.. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఆయనకు ఈ సారి ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ చేయలేదు.. దాంతో రాజకీయాల్లో యనమల రామకృష్ణుడి శకం ముగిసిందా అన్న చర్చ మొదలైంది. నాలుగు దశాబ్దాలకు పైబడిన రాజకీయ జీవితంలో తొలిసారి చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండాపోయిన యనమల పొలిటికల్ ఫ్యూచర్‌పై పెద్ద చర్చే జరుగుతోందిప్పుడు.టీడీపీలో అత్యంత సీనియర్ నేతలుగా కొనసాగుతున్న నేతల్లో యనమల రామకృష్ణుడు ఒకరు. అశోక్ గజపతి రాజు, యనమల రామకృష్ణుడు, షరీఫ్ వంటి సీనియర్లు టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. యనమల రామృకృష్ణుడు తొలిసారి 1983లో ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ఏదో ఒక చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తూనే ఉన్నారు. మంత్రిగా, స్పీకర్‌గా, ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గా అనేక కీలకపదవులు నిర్వహించారు. 73 ఏళ్ల వయస్సులోనూ రాజకీయాల్లో యాక్టివ్ గానే ఉంటున్నారు.అయితే పార్టీలో యువతను ప్రోత్సహించాలనే కొత్త ఫార్ములాను టిడిపి ఈమధ్య ఆచరణ లో పెడుతోంది. దాని కారణంగా యనమల లాంటి సీనియర్లను పక్కన పెడుతున్నారు అనే ప్రచారం పార్టీలోనే సాగుతోంది. యనమల కుమార్తె దివ్య ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా తుని శాసనసభ్యురాలి గా ఉన్నారు. 1983 నుండి 2004 వరకూ 6 సార్లు ఎమ్మెల్యే గా యనమల రామకృష్ణుడు గెలిచిన నియోజకవర్గం అది. 2009 లో తొలిసారి ఓటమి చెందినా ఆయనకు కీలక పదవులు ఇచ్చి టీడీపీ గౌరవించింది.2014లో టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఎమ్మెల్సీగా ఉన్న యనమలకు చంద్రబాబు మంత్రిపదవి కట్టబెట్టారు. పార్టీ అధికారంలో లేనప్పుడు సైతం పీఏసీ చైర్మన్ వంటి పదవులు ఇచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న యనమల రామకృష్ణుడి పదవీ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే ఈసారి ఆయనకు ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇవ్వకపోవడంతో పొలిటికల్ గా యనమల కెరీర్ కు చెక్ పడినట్టే అని ప్రచారం మొదలైంది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో యనమలకు మరోసారి అవకాశం దక్కుతుందని భావించారు.టీడీపీకి దక్కిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు బీసీలకు కేటాయించినా యనమలకు మాత్రం ఛాన్స్ దక్కలేదు. బీటీ నాయుడు, బీద రవిచంద్రలను బీసీ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎంపిక చేశారు. యనమల తుని నుంచి 2009 ఎన్నికల్లో తొలి సారి పరాజయం పాలయ్యారు. అప్పుడు కూడా చంద్రబాబు 2013లో ఆయన్ని ఎమ్మెల్సీని చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు యనమల శాసనమండలి సభ్యుడిగా కొనసాగుతూ వచ్చారు. అదీకాక యనమల బంధుగణానికి కూడా చంద్రబాబు పార్టీలో మంచి ప్రాధాన్యతే ఇచ్చారు. యనమల సన్నిహిత బంధువు , టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్ ప్రస్తుతం మైదుకూరు టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. పుట్టా మహేష్‌కుమార్ ఏలూరు ఎంపీగా గెలిచారు. యనమల కూతురు తుని ఎమ్మెల్యేగా విజయం సాధించారుఅయినా తనకు టికెట్ దక్కకపోవడంపై యనమల ఎలా రియాక్ట్ అవుతారా అన్న అంశంపైనే పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. వాస్తవానికి చంద్రబాబు తన కేబినెట్ లో యనమలకు అవకాశం ఇవ్వకపోవడంతో.. ఇప్పటికే యనమల ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు కనిపిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి కొలువుదీరిన తరువాత కాకినాడ పోర్టు విషయంలో తెలుగుదేశం తీసుకున్న నిర్ణయాన్ని, అనుసరించిన విధానాన్ని వ్యతిరేకిస్తూ యనమల కొన్ని వ్యాఖ్యలు చేయడంతో ఆయన పార్టీకి దూరం జరుగుతున్నారా అన్న అనుమానాలు కూడా అప్పట్లో వ్యక్తం అయ్యాయిపొలిటికల్ గా ఎప్పుడు గుంభనంగా ఉండే యనమల రామకృష్ణుడు కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక
సమయంలో ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. బీసీ కోటాలో ఆయన ఆ పదవి ఆశించారు. దక్కకపోయేసరికి కొంత అసంతృప్తికి లోనై అధ్యక్షుడికి లేఖ రాశారు.ఇక ఇప్పుడు తాజాగా ఆయనకు ఎమ్మెల్సీగా మరో అవకాశం ఇవ్వకపోవడంతో యనమల ఎలా రియాక్ట్ అవుతారన్న ఆసక్తి నెలకొంది. మరోవైపు యనమల పార్టీకి చేసిన సేవలను దృష్టిలో పెట్టుకుని హై కమాండ్ ఏదో ఒక కీలకపదవి ఇస్తుందని, లేదా 2027 లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సి స్థానాల్లో అయినా ఆయనకు చోటు కల్పిస్తారని యనమల సన్నిహితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి యనమల పొలిటికల్ ఫ్యూచర్ ఎలా ఉండబోతుందో?

# తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై రగడ..




**హైదరాబాద్, మార్చి 17, పెన్ పవర్:**
ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు త్వరలో మారనుంది. బదులుగా ప్రముఖ తెలంగాణ కవి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరును ఆ యూనివర్సిటీకి పెట్టనున్నారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయం చట్టానికి సవరణ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్చి 15న అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టగా.. మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. గత సెప్టెంబరు 20న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో సురవరం పేరు పెట్టాలని నిర్ణయించగా.. ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేశాఉ. పదో షెడ్యూల్‌లో ఈ వర్సిటీ ఉండటంతో ఇప్పటివరకు పేరు మార్చలేదు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి కేవలం తెలంగాణ విద్యార్థులకు మాత్రమే ఈ యూనివర్సిటీలో ప్రవేశాలను పరిమితం చేశారు. దీంతో 1985 డిసెంబరు 2న స్థాపించిన తెలుగు యూనివర్సిటీ పేరును రేవంత్ ప్రభుత్వం మార్చిందితెలుగు యూనివర్సిటీకి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయ డంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని శ్రీరాములు జయంతి సందర్భంగా కేంద్ర బండి సంజయ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు గొప్ప దేశభ క్తుడు. అలాంటి మహనీయుని పేరును తొలగించాల్సిన అవస రం ఏముందని ప్రశ్నించారు. సురవరం ప్రతాప్‌రెడ్డి అంటే మాకు గౌరవం ఉంది. ఆయన తెలుగు భాష ఉన్నతికి కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఆయన పేరును జరిపితే బాగుంటుంది. కానీ వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆయనను అవమానించడం అవుతుంది. ఆంధ్రా మూలాలు ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొలగించిన కాంగ్రెస్ సర్కారు.. ఎన్టీఆర్ పార్కు, కాసు బ్రహ్మానందరెడ్డి, నీలం సంజీవరెడ్డి పార్కుల పేర్లను, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియం పేరును మార్చగలదా? అంటూ ప్రశ్నించారు. రేవం త్ ప్రభుత్వం తమ తప్పిదాన్ని సరిదిద్దుకొని తెలుగు యూనివ ర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడంపై ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ బండి సంజయ్‌కు వినతిపత్రం అందజేశారు.రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం ఇటిక్యాలపాడుకు చెందిన సురవరం ప్రతాపరెడ్డి 1896 మే 28న జన్మించారు. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో న్యాయవాద విద్య అభ్యసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన. 1952లో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా హైదరాబాద్ స్టేట్ శాసనసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదే 1953 ఆగస్టు 25న ఆయన మృతి చెందారు. ఆయన రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది.

# పది సూత్రాలతోనే పోస్టులు...

**తిరుపతి, మార్చి 17, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టు భర్తీ విషయంలో కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తుండటంతో దిగువ స్థాయి నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాము పడిన కష్టానికి ఈసారైనా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నారు. ఇటు కూటమిలోని అన్ని పార్టీలూ నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తల పేర్లను పంపాలని చంద్రబాబు నాయుడు సూచించడంతో వారు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల నుంచి పేర్లు అయితే వచ్చాయి. పోటీ మాత్రం తీవ్రంగా ఉంది. ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై ఇంకా కసరత్తు కొనసాగుతుంది. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో చంద్రబాబు అనేక సూత్రాలను పాటిస్తున్నారు. ప్రాంతాలు, కులాలు, పార్టీల వారీగా పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన పోస్టులకు గత ఎన్నికల్లో సీట్లు దక్కని వారి పేర్లను కూడా పరిశీలిస్తున్నారు. వారిని కొంత కాలం నామినేటెడ్ పదవుల్లో ఉంచితే కొంతలో కొంత ఎమ్మెల్సీ, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ తగ్గుతుందని భావిస్తున్నారు. అందుకే మాజీ ఎమ్మెల్యేలను, గత ఎన్నికల్లో టిక్కెట్ రాని వారికి ముఖ్యమైన పోస్టుల్లో నియమించాలన్న ప్రతిపాదన ఒకటి ఆయన సీరియస్ గానే పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన నేతలకు ఇప్పటికే ఫోన్లు చేసి సమాచారం అందించి వారి అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు చెబుతున్నారు. రెండు హామీల విధివిధానాలపై చర్చ ప్రధాన దేవాలయాల్లో... ముఖ్యంగా ప్రధాన దేవాలయాల్లో బాగా కష్టపడి పనిచేసిన నేతలకు, కార్యకర్తలకు ఇవ్వాలని చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో పాలకమండలిని భర్తీ చేసే ఉద్దేశ్యంతో ఉన్న ఆయన ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులకు ముఖ్యమైన నేతలకు ఇవ్వాలని భావిస్తున్నారు. పోస్టులు తక్కువ, పేర్లు ఎక్కువగా ఉండటంతో మొదటి రెండు జాబితాల్లో రాని వారికి మలి జాబితాలో చోటు కల్పించాలని చూస్తున్నారు. ఎమ్మెల్యేల ప్రతిపాదనలతో పాటు తాను సొంతంగా నియోజకవర్గాల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆయన పేర్లను ఖరారు చేస్తుండటంతో పాటు లోకేశ్ సూచించిన వారికి కూడా కొంత ప్రాధాన్యత దక్కే అవకాశాలున్నాయి. దీంతో తమ్ముళ్లలో టెన్షన్ నెలకొంది. తమకు ఈసారైనా పదవులు వస్తాయా? రావా? అన్న దానిపై ఆందోళనలో ఉన్నారు.

# వర్మ త్యాగంపై సోషల్ మీడియాలో ఫైట్

**కాకినాడ, మార్చి 17 పెన్ పవర్:** జనసేన ఆవిర్భావ దినోత్సవం నాడు పిఠాపురంలో జరిగిన సమావేశం తర్వాత రాష్ట్రంలో కూటమిలోని ప్రధాన పార్టీలైన టీడీపీ, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరిగింది. పిఠాపురం వేదికగా చేసిన వ్యాఖ్యలు రెండుపార్టీల క్యాడర్ సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకునే పరిస్థితి ఏర్పడింది. పార్టీ అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మధ్య కెమెస్ట్రీ బాగానే ఉన్నప్పటికీ క్యాడర్ మాత్రం పూర్తిగా ఈ సభ తర్వాత విడిపోయినట్లే కనిపిస్తుందని సోషల్ మీడియాలో పోస్టింగ్ లు చూస్తుంటే అర్థమవుతుంది. ఇద్దరు ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఎవరి వల్ల గెలుపు అనే అంశంపై తమకు తోచినట్లు పెడుతున్న కామెంట్స్ కాక రేపుతున్నాయ్. జయకేతనం సభలో పవన్ కల్యాణ్ తో పాటు నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఉష్ణోగ్రతల కంటే గరిష్టంగా హీట్ ను రెండు పార్టీలలో పుట్టించిందనే చెప్పాలి. నాలుగు దశాబ్దాల చరిత్ర ఉన్న తెలుగుదేశాన్ని తానే నిలబెట్టానని పవన్ కళ్యాణ్ అన్న కామెంట్లు, వర్మను ఉద్దేశించి నాగబాబు పరోక్షంగానే చేసిన కామెంట్ల పైనే ఇప్పుడు సోషల్ మీడియాలో తమ్ముళ్లు బాధపడిపోతున్నారు. తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నలభై ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీని ఒకరు నిలబెట్టేదేంటని ప్రశ్నిస్తున్నారు. తమకు 175 నియోజకవర్గాల్లో ఓటు బ్యాంకు, క్యాడర్ బలంగా ఉందని, జనసేన ఎన్ని నియోజకవర్గాల్లో బలంగా ఉందో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. ఈ విషయాలు తెలియకుండా మాట్లాడితే ఊరుకోబోమంటూ ఒకరకంగా వార్నింగ్ లు ఇచ్చినట్లే వారి కామెంట్స్ కనపడుతున్నాయి జనసేన క్యాడర్ కూడా ధీటుగానే సమాధానం ఇస్తుంది. నిజానికి జైల్లో ఉన్న చంద్రబాబును పవన్ కల్యాణ్ పరామర్శించడం దగ్గర నుంచి కూటమి ఏర్పాటు వరకూ ఆయన చేసిన కృషిని మరిచిపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. కష్టకాలంలో ఉన్న టీడీపీని పవన్ కల్యాణ్ ఆదుకున్న విషయాన్ని ఎవరైనా ఒప్పుకుని తీరాల్సిందేనని, ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని నిలదీస్తున్నారు. తాము కష్టపడి పనిచేయడం, తక్కువ సీట్లకే పోటీ చేయడం, ఉభయ గోదావరి జిల్లాల్లో తమకు పట్టున్నా ఓటు చీలకుండా కూటమి గెలుపునకు కారణం ఎవరనివారు సోషల్ మీడియా వేదికగా అంటున్నారు. దీంతో .. కూటమి మధ్య అగాధం ఏర్పడుతుందనే ఆందోళన ఇరు పార్టీల నేతల్లో కనిపిస్తుంది. నాగబాబు విషయాన్ని పెద్దగా సీరియస్ గా తీసుకోకపోయినా.. వర్మ చేసిన త్యాగాన్ని ఆయన కించపర్చడం ఏంటని టీడీపీ క్యాడర్ గుర్రుగా ఉంది. గతంలో వర్మ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినప్పుడు ఎవరికి ఎన్ని ఓట్ల శాతం వచ్చాయో తెలుసుకుంటే బాగుంటుందని కూడా సూచిస్తున్నారు. కూటమి అంటే కలసి పోటీ చేయడం, కలసి పనిచేయడమేనని, అంతే తప్ప ఏ ఒక్కరి వల్లో విజయం సాధ్యం కాదని, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని భావించి జనం ఓట్లేశారని తెలుగు తమ్ముళ్లు అంటున్నారు. ఇదే సమయంలో జనసేన ను కించపరిస్తే నష్టపోయేదే మీరేనంటూ జనసైనికులు కూడా హెచ్చరిస్తున్నారు. మొత్తం మీద జయకేతనం సభ మాత్రం రెండు పార్టీల క్యాడర్ లో గ్యాప్ మాత్రం బాగానే కనిపిస్తుంది. ఇద్దరూ సంయమనం పాటిస్తేనే మంచిదని, లేకుంటే ఇరువురికి నష్టమన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది.

### పోలీసులు జగన్ కు కొమ్ముకాస్తున్నారు

# దస్తగిరి భార్య ఆవేదన



**కడప, మార్చి 17, పెన్ పవర్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు రెండు రాష్ట్రాల్లో ఎంతటి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. హత్యకేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి భార్య షాబానా మీద దాడి జరిగింది. ఇద్దరు వైసీసీ మహిళా కార్యకర్తలు తన మీద దాడికి పాల్పడ్డారని దస్తగిరి భార్య వెల్లడించింది. పులివెందుల నియోజక వర్గంలోని తొండూరు మండలం మల్యాల గ్రామంలో తన మీద దాడి చేశారని తెలిపింది.మల్యాల గ్రామంలో బంధువుల ఇంటికి వెళ్లిన షాబానా మీద ఇద్దరు మహిళా కార్యకర్తలు ఇంట్లోకి చొరబడి ఉద్దేశ పూర్వకంగానే తనను బూతులు తిడుతూ దాడి చేశారని షాబానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆమె ఓ వీడియోను విడుదల చేశారు. ప్రశాంతంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ పాలనలో జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. కొందరు మహళలు తన ఇంట్లోకి చొరబడి.. ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని షాబానా తెలిపారు. వాళ్లు అంతటితో ఆగకుండా ఏడాదిలోపు నీ భర్త దస్తగిరిని నరికేస్తామని ఇద్దరు వైసీపీ కార్యకర్తలు హెచ్చరించారని షాబానా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. జగన్, అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా నీ భర్త మాట్లాడేంత ధైర్యం ఎక్కడికి వచ్చిందంటూ విచక్షణా రహితంగా కొట్టారని ఆమె తెలిపారు. అదే సమయంలో మరో ఇంట్లో ఉన్న దస్తగిరి సమాచారం అందుకుని వెంటనే ఘటనా స్థలానికి గన్ మెన్లతో వచ్చినప్పటికీ ఇద్దరు మహిళలు ఏ మాత్రం తగ్గకుండా దంపతుల ఇద్దరిపై ఇష్టానుసారంగా మాట్లాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తొండూరు పులివెందుల రూరల్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ వాళ్లు ఇంతవరకు కేసు నమోదు చేయలేదని షాబానా వాపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..“ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డికి వ్యతిరేకంగా దస్తగిరి మాట్లాడుతారా ? అంటూ విచక్షణారహితంగా కొట్టారు. మల్యాల గ్రామానికి చెందిన శంషున్, పర్వీన్ లను ఎవరు పంపితే నా మీద దాడి చేశారో పోలీసులు తేల్చాలి. వివేకా వాచ్‌మెన్ రంగన్న చనిపోయిన తర్వాత నా భర్తను చంపాలని చూస్తున్నారు. సంవత్సరంలో చంపేస్తాము. ముక్కలు ముక్కలుగా నరికేస్తామన్నారు. జగన్, అవినాష్ రెడ్డిల మీద తప్పుడు సాక్ష్యం చెప్పి జైలుకు పోయి వచ్చిన తర్వాత హారతులు ఇస్తావా.. అంటూ నన్ను విచక్షణారహితంగా బూతులు మాట్లాడుతూ కొట్టారు. దస్తగిరిని చంపిన నాలుగేళ్ల తర్వాత నన్ను చంపుతామన్నారు. ఇద్దరు మహిళలు పదే పదే అవినాష్ రెడ్డి పేరు ప్రస్తావించారు. ఘటన జరిగి 3 రోజులైనా ఇప్పటి వరకు పోలీసులు కేసు నమోదు చేయలేదు” అని షబానా ఆవేదన చెందారు.

# హ్యారీ బ్రూక్‌పై రెండేళ్ల నిషేధం.. మొయిన్ అలీ ఇలా అనేశాడేంటి!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ యువ క్రికెటర్ హ్యారీ బ్రూక్?పై బీసీసీఐ నిషేధం విధించిన సంగతి తెలిసిందే. అర్ధాంతరంగా ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో బ్రూక్ పై రెండేళ్ల పాటు ఐపీఎల్?లో ఆడే అవకాశం లేకుండా బ్యాన్ చేసింది. దీని ప్రకారం ఈ ఇంగ్లీష్ యువ బ్యాటర్ 2025, 2026 ఐపీఎల్ సీజన్స్?లో ఆడడానికి వీలు లేదు. వేలంలో ఫ్రాంచైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేసిన తర్వాత.. ఆ ఆటగాడు గాయపడితే తప్ప ఇతర ఏ కారణంతో విదేశీ ఆటగాళ్లు వైదొలిగినా రెండేళ్ల నిషేధం తప్పదని ఐపీఎల్ నియమనిబంధనల్లో స్పష్టంగా ఉంది. ఈ రూల్ విధించిన తర్వాత నిషేధం ఎదర్కొన్న తొలి ఆటగాడు బ్రూక్. బ్రూక్ పై నిషేధం విధించడడంతో ఇంగ్లాండ్ మాజీ ఆల్ రౌండర్ మొయిన్ అలీ బీసీసీఐ రూల్ ను సమర్ధించాడు. ఈ ఇంగ్లీష్ ఆల్ రౌండర్ నిషేధం ఖచ్చితంగా 'కఠినమైనది' కాదని చెప్పాడు. అలీ మాట్లాడుతూ.. "గతంలో చాలా మంది విదేశీ ఆటగాళ్లు ఇలాగే చేశారు. ఆపై తిరిగి వచ్చి మెరుగైన ఆర్థిక ప్యాకేజీని పొందారు. ఇలాంటి విషయాలు గందర గోళానికి గురి చేస్తాయి. బ్రూక్ తప్పుకోవడంతో ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ తమ ప్రణాళికలన్నింటినీ మార్చుకోవడం చాలా కష్టంతో కూడుకున్నది. కుటుంబ కారణాల వల్ల లేదా గాయం వలన తప్పుకుంటే అది వేరుగా ఉండేది. కానీ బ్రూక్ కారణం వేరుగా ఉంది. ఈ విషయంలో నేను బీసీసీఐ రూల్ తో ఏకీభవిస్తున్నాను". అని మొయిన్ చెప్పుకొచ్చాడు.

బ్రూక్ ఐపీఎల్ కంటే దేశానికే ఎక్కువగా ప్రాధాన్యమిచ్చాడు. ఇంగ్లాండ్ క్రికెట్ పైనే ఆడడంపై తాను దృష్టి పెట్టినట్టు ఖరాఖండిగా చెప్పేశాడు. బ్రూక్ ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ జట్టులో రెగ్యులర్ ప్లేయర్. జూన్ నెలలో ఇండియాతో ఇంగ్లాండ్ ఐదు టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. 2025-27 టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో భాగంగా ఇంగ్లాండ్ ఆడుతున్న తొలి సిరీస్ ఇది. ఈ సిరీస్ పైనే బ్రూక్ తన పూర్తి దృష్టి పెట్టనున్నట్టు తెలుస్తుంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ హ్యారీ బ్రూక్ ను రూ. 6.25 కోట్లకు దక్కించుకుంది. బ్రూక్ స్థానంలో ఢిల్లీ ఇంకా ఎవరినీ తీసుకోలేదు. ఐపీఎల్ నుంచి తనకు తప్పుకోవడంపై ఢిల్లీ క్యాపిటల్స్ కు బ్రూక్ క్షమాపణలు తెలిపాడు.

# మా టైమ్ వస్తుంది.. వరుసగా ఐదు ఐపీఎల్ టైటిల్స్ కొడతాం: రూ. 11 కోట్ల RCB ప్లేయర్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. విరాట్ కోహ్లీ, డివిలియర్స్, గేల్ లాంటి ఆటగాళ్లు ఈ జట్టుకు ఆడడం వలన ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. ఎంత క్రేజ్ ఉన్నప్పటికీ ఐపీఎల్ మొదటి సీజన్ నుంచి ఆర్సీబీకి టైటిల్ అనేది అందని ద్రాక్షే. ప్రతిసారి ఎన్నో ఆశలతో టోర్నీలోకి అడుగుపెట్టడం, బొక్కాబోర్లా పడడం ఆ జట్టుకు పరిపాటి. ఆటగాళ్లను మార్చినా.. కెప్టెన్లను మార్చినా.. ఆఖరికి ఆ జట్టు కోచ్ ను మార్చినా.. ఫలితం మాత్రం మారడం లేదు. 2016 లో ఫైనల్లో విజయం అంచు వరకు వచ్చి ఓడిపోయింది.గత సీజన్ లో వరుసగా 7 మ్యాచ్ ల్లో గెలిచి ప్లే ఆఫ్ బెర్త్ కన్ఫర్మ్ చేసుకున్న ఆర్సీబీ.. ఎలిమినేటర్ మ్యాచ్లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడిపోయింది. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న సీజన్ లో ఈ సారి కొత్త జట్టుతో బరిలోకి దిగుతుంది. కోహ్లీ, యష్ దయాల్, పటిదార్ మినహాయిస్తే ఈ సారి జట్టు మొత్తం మారిపోయింది. దీంతో ఈ సీజన్ లో అయినా ఆ జట్టు టైటిల్ అందుకోవాలని ఫ్యాన్స్ భావిస్తున్నారు.ఈ సారి ఆర్సీబీ టైటిల్ గెలిపించడమే తన లక్ష్యమని.. ఆ జట్టులో చేరిన కొత్త వికెట్ కీపర్ జితేష్ శర్మ సీజన్ కు ముందు ధీమా వ్యక్తం చేశాడు.



జితేష్ దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఖ్రూా%) కలను పంచుకున్నాడు. క్రిక్‌స్టాసీతో ప్రత్యేక పాడ్‌కాస్ట్‌లో మాజీ పంజాబ్ కింగ్స్ (%ూదీఖూ%) స్టార్ ఈ విధంగా మాట్లాడాడు. " ఈ సీజన్ ఐపీఎల్ గెలవాలనుకుంటున్నా. గెలిచి విరాట్ కోహ్లీకి అంకితమిస్తాను. ఆర్సీబీ జట్టుకు ఫినిషర్ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాను. ఈ సీజన్ లో మేము 14 మ్యాచ్ ల్లో 11 మ్యాచ్ లు గెలుస్తాం. మా టైం వచ్చి ఒక్కసారి ఆర్సీబీ టైటిల్ గెలిస్తే వరుసగా ఐదు సీజన్ లలో టైటిల్స్ గెలుస్తుంది". అని జితేష్ అన్నాడు.ఇదిలా ఉండగా ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో జితేష్ శర్మను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ 11 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు మెగా వేలంలో మొత్తం 19 మంది ప్లేయర్లను కొనుగులు చేసింది. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హాజిల్‌వుడ్ ను అత్యధికంగా రూ.12.50 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసింది. ఈ సీజన్ లో తమ తొలి మ్యాచ్ ను డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో తలపడనుంది. ఈ సీజన్ కు ఇదే తొలి మ్యాచ్ కావడం విశేషం.

# అనుభవానికే ఓటు.. వైస్ కెప్టెన్‌ను ప్రకటించిన ఢిల్లీ క్యాపిటల్స్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ తమ వైస్ కెప్టెన్ ను ప్రకటించింది. ఇటీవలే ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను కెప్టెన్ గా నియమించిన ఢిల్లీ ఫ్రాంచైజీ.. సోమవారం (మార్చి 17) తమ జట్టుకు వైస్ కెప్టెన్ ఎవరో రివీల్ చేసింది. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు కెప్టెన్ గా చేసిన సౌతాఫ్రికా బ్యాటర్ ఫాఫ్ డు ప్లెసిస్‌ను తమ వైస్ కెప్టెన్ గా నియమిస్తూ అధికారికా ప్రకట చేసింది. సోమవారం మధ్యాహ్నం వారి అధికారిక ఎక్స్ లో పోస్ట్ చేస్తూ ఈ విషయాన్ని ధృవీకరించింది. 2025 నవంబర్ 25న జరిగిన మెగా వేలంలో మాజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫాఫ్ డుప్లెసిస్ ను రూ. 2 కోట్ల కనీస ధరకు ఢిల్లీ క్యాపిటల్స్ దక్కించుకుంది. మొదట్లో ఈ సఫారీ బ్యాటర్ ను కొనడానికి ఏ ఒక్కరు కూడా ఆసక్తి చూపించకపోవడం విచారకరం. చివరికి ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని కనీస ధర రూ. 2 కోట్లకు దక్కించుకుంది. డుప్లెసిస్ పై నమ్మకం ఉంచడమే కాదు అతనికి ఏకంగా వైస్ కెప్టెన్ గా నియమించడం విశేషం. డుప్లెసిస్ ఐపీఎల్ మూడు సీజన్ ల పాటు రాయల్ ఛాలెంజర్స్



బెంగళూరు జట్టుకు కెప్టెన్ గా చేసిన అనుభవం ఉంది. బ్యాటర్ గాను అద్భుతంగా రాణించగల ఈ సౌతాఫ్రికా ఆటగాడిపై ఢిల్లీ క్యాపిటల్స్ భారీ ఆశలే పెట్టుకుంది. ఇప్పటికే ఢిల్లీ క్యాపిటల్స్ కు కేఎల్ రాహుల్, మిచెల్ స్టార్క్ రూపంలో ఆ జట్టు బలంగా కనిపిస్తుంది. డుప్లెసిస్ చేరడంతో ఆ జట్టు బలం పెరగనుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో డుప్లెసిస్ బాగా ఆడినప్పటికీ అతని మీద బెంగళూరు జట్టు నమ్మకం ఉంచలేదు. రిటైన్ చేసుకోకుండా వేలంలో అతన్ని రిలీజ్ చేసింది. గత సీజన్ లో రూ. 7 కోట్లకు ఆర్సీబీ తరపున ఆడాడు. ప్రస్తుత ప్రపంచ క్రికెట్ లో ఈ సౌతాఫ్రికా ప్లేయర్ సూపర్ ఫామ్ లో ఉన్నాడు. అబుదాబి టీ20 లీగ్ లో అదరగొట్టాడు.

**ఐపీఎల్ 2025 ఢిల్లీ క్యాపిటల్స్ స్క్వాడ్**

అభిషేక్ పోరెల్, ఫాఫ్ డు ప్లెసిస్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్, డోనోవన్ ఫెరీరా, అజయ్ మండల్, మన్వంత్ కుమార్, అశుతోష్ శర్మ, మాధవ్ తివారీ, దుష్మంత చమీర, కుల్దీప్ యాదవ్, నివేద్‌రాజ్ కుమార్, మిచెల్ స్టార్క్, త్రిపురాన విజయ్



వైట్‌లో గార్జియస్ కావ్యా థాపర్ విజన్

# 'హిట్ 3'.. నాని గట్టిగానే ప్లాన్ చేస్తున్నాడు!

నాని హీరోగా నటించనున్న 'హిట్ 3' సినిమా గురించి రోజుకో కొత్త అప్డేట్ బయటికి వస్తోంది. మొదటి రెండు భాగాల్లో వరుసగా విశ్వక్ సేన్, అడివి శేషులు లీడ్ రోల్స్ చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీలో.. ఇప్పుడు నాని మెయిన్ లీడ్‌గా వస్తుండటం సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇదే సర్‌ప్రైజ్‌కు తోడు.. ఈ సినిమాలో మరో ఆసక్తికరమైన నటుడిని తీసుకొచ్చినట్టు సమాచారం. సినిమా కేవలం తెలుగు ప్రేక్షకులకు మాత్రమే కాకుండా.. పాన్ ఇండియా రేంజ్‌లో ఆకట్టుకునేలా ఉండబోతోందట.దర్శకుడు శైలేష్ కొలను ఈసారి కథను మరింత విస్తృతంగా అందరికి కనెక్ట్ అయ్యేలా డిజైన్ చేశారని సమాచారం. కాశ్మీర్ నుంచి బీహార్ వరకు విస్తరించిన కథాంశంతో, ఇండియా మొత్తం తిరిగే ప్లాన్‌లో ఉన్నట్లు టాక్. ఇందులో హిందీలోనే మాట్లాడే ఒక క్యారెక్టర్ కాస్త హైలెట్ అవుతుందట. ఇక అందుకు అవసరమయ్యే క్యారెక్టర్‌కు ఒక ప్రముఖ నటుడిని తీసుకున్నారట. అతను మరెవరో కాదు, 'సూపర్ బాయ్స్ ఆఫ్ మలేగావ్' ఫేమ్ సాకిబ్ అయూబ్ అని తెలుస్తోంది. నానికి ఏ క్యారెక్టర్ కోసం ఏం కావాలో స్పష్టంగా తెలుసు. అందుకే తన వాయిస్, యాక్టింగ్ పరంగా బాగా కనెక్ట్ అయ్యేలా చేసినట్టు చెబుతున్నారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ సమయంలోనే సాకిబ్‌ను ఈ పాత్రకు తీసుకోవాలని నాని డిసైడ్ అయ్యాడట.



మొదటిసారి నానితో కలిసి పనిచేసే అవకాశం రావడంతో, సాకిబ్ ఆశ్చర్యపోయాడట. కానీ షూటింగ్ మొదలైన తర్వాత ఆయన నాని వర్కింగ్ స్టైల్, పర్ఫెక్షన్ చూసి నానికి అంతం రెస్పెక్ట్ ఎందుకు ఇస్తారో అర్థమైందని అంటున్నాడు. సినిమా పాన్ ఇండియా లెవల్లో నిర్మించబోతుండటంతో.. ఇందులోని పాత్రలకు మరింత ప్రాముఖ్యత పెరిగిందట.'హిట్ 3'లో నాని చేసే పాత్రలో భారీ యాక్షన్ ఎలిమెంట్స్ ఉంటాయని టాక్. ఇదివరకు వచ్చిన రెండు పార్ట్స్‌లోనూ డిటెక్టివ్ థ్రిల్లర్ టోన్ ఎక్కువగా ఉండగా.. ఈసారి మాత్రం స్టోరీ మలుపులు మరింత థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. పైగా గత సినిమాల కంటే స్క్రీన్‌ప్లేలో ఇన్వెస్టిగేషన్‌ను మళ్లీ కొత్తగా ట్రై చేసినట్టు తెలుస్తోంది. హిందీ బాషా నేపథ్యంతో కూడిన క్యారెక్టర్ కావడం వల్ల సాకిబ్ ఈ సినిమా కోసం స్పెషల్‌గా వాయిస్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట.ఇక నాని 'హిట్ 3'కి మాత్రమే కాదు, ఈ ఫ్రాంచైజీకి నిర్మాతగా ఉండడం అతనికి స్పెషల్ క్రెడిట్ తెచ్చిపెట్టింది. గతంలో వచ్చిన రెండు భాగాలూ నాని బ్యానర్‌లోనే వచ్చాయి. కానీ ఈసారి మూడో పార్ట్‌లోనే మెయిన్ లీడ్‌గా నటిస్తూ మరో ప్రయోగం చేస్తున్నాడు. ఇది కచ్చితంగా సినిమాకు మరింత బలం ఇవ్వబోతుంది. థ్రిల్లర్ జానర్‌కు టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యాన్ని నాని ఎలాగైనా మరింత ప్రామాణికంగా ఉపయోగించుకోవాలని ప్లాన్ చేస్తున్నాడు.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా 2025లో విడుదల కానుంది. అందులోనూ హిట్ ఫ్రాంచైజీ గత రెండు సినిమాలకు బాగా పేరు రావడం, టెక్నికల్ వాల్యూస్ పరంగా చాలా హై స్టాండర్డ్స్‌లో ఉండటంతో 'హిట్ 3'పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి, నాని ప్రధాన పాత్రలో వచ్చిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.



రాశి ఖన్నా యొక్క అద్భుతమైన క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com